

# ఎల్లో సింగం

YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 285 | పేజీలు 14 | వేల 4/- | ఆదివారం 12 అక్టోబర్ 2025



## దూరదృష్టి, నిబద్ధతే ప్రత్యేక నేతగా తీర్చిదిద్దాయి

### 15 ఏళ్ల నేతృత్వానికి దేశ నాయకుడి శుభాకాంక్షలు!

- స్వర్ణాంధ్ర కోసం కేంద్రంతో కలిసి ముందుకు పోతాం: చంద్రబాబు ప్రతిజ్ఞ
- వికసిత్ భారత్ లక్ష్యానికి మద్దతుగా టీడీపీ సిద్ధం: ప్రధానికి సీఎం హామీ
- "సేవే లక్ష్యం" మంత్రంతో మోదీ, చంద్రబాబు పరస్పర గౌరవం
- దేశ అభివృద్ధికి రెండు దిశానాయకుల మైత్రీ సంభాషణ

**అమరావతి, అక్టోబర్ 11(ఎల్లో సింగం):**

ప్రధాని నరేంద్ర మోదీ సీఎం చంద్రబాబుకు శనివారం ఫోన్ చేశారు. సీఎంగా 15 ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. దూరదృష్టి, నిబద్ధత, విలువల వల్లే చంద్రబాబు రాజకీయ జీవితం విజయవంతమైందని మోదీ అన్నారు. ఇరువురు సీఎంలుగా ఉన్నప్పుడు అనేక సందర్భాల్లో కలిసి పని చేశామని నాటి సంగతులను మోదీ గుర్తు చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతికి చంద్రబాబు చేస్తున్న కృషి కొనసాగాలని... ప్రజా సంక్షేమ బాటలో సీఎం చంద్రబాబు అంకితభావంతో చేస్తున్న కృషి మరింత ఫలప్రదం కావాలని ప్రధాని ఆకాంక్షించారు. దీనికి స్పందించిన సీఎం చంద్రబాబు... ప్రధాని మోదీ సహకారంతో స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధిస్తామని చెప్పారు. ప్రధాని నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా పని చేస్తామని సీఎం చంద్రబాబు మోదీతో అన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత ప్రధానిగా మోదీ 25 ఏళ్లుగా దేశానికి సేవలందిస్తున్నారని చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని ట్వీట్ చేయగా ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు.

## కూటమి ప్రభుత్వ పాలనలో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారనున్నాయి

- నేడు విశాఖలో ఐటీ మంత్రి నారా లోకేష్ పర్యటన
- రూ.1,500 కోట్ల పెట్టుబడి, వెయ్యిమందికి పైగా ఉద్యోగాలు కల్పించనున్న సిఫీ

**అమరావతి, అక్టోబర్ 11(ఎల్లో సింగం):**



విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పన లక్ష్యంగా, విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ శరవేగంగా అడుగులు వేస్తున్నారు. అక్టోబర్ 12న విశాఖలో మొట్టమొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు శంకుస్థాపన జరగనుంది.

భారతదేశంలో తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్వేగా విశాఖ రూపుదిద్దుకుంటుండగా, సముద్రపు కేబుల్ కనెక్టివిటీ మరియు ఏఐ మౌలిక సదుపాయాలు బలోపేతం కావడం సులభం అవుతుంది.

3.6 ఎకరాల భూమిలో రూ.1500 కోట్ల పెట్టుబడితో సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ నిర్మాణం చేపడుతుంది. ఈ ప్రాజెక్టుతో 1000కి పైగా ఉద్యోగావకాశాలు సృష్టించనున్నారు.

విశాఖ కొత్త ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ సముద్రపు కేబుల్ కనెక్టివిటీ మెరుగుపరచి, సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, థాయ్లాండ్ వంటి దేశాలతో వేగవంతమైన డేటా ప్రాసెసింగ్ సదుపాయం కల్పిస్తుంది.

# చిరు వ్యాపారమే పెద్ద మార్పుకు చిహ్నం!

### జీవితాలలో వెలుగులు నింపే ప్రభుత్వం.. అభివృద్ధి కోసం ప్రతి అడుగు: సీఎం చంద్రబాబు



"ప్రతి కుటుంబానికి స్థిరమైన ఆదాయం రావాలన్నదే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. వన్ ఫ్యామిలీ – వన్ ఎంట్రప్రెన్యూర్ దృక్పథంతో ప్రతి ఇంటా ఓ చిరు వ్యాపారం లేదా చిన్న పరిశ్రమ ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇది కేవలం ఉపాధి కల్పన మాత్రమే కాదు, ఆత్మగౌరవాన్ని పెంచే మార్గం కూడా. మహిళలు, దివ్యాంగులు, వెనకబడిన వర్గాల వారు స్వయం ఉపాధితో సమాజంలో నిలదొక్కుకునేలా సమర్థవంతమైన సౌకర్యాలు కల్పిస్తున్నాం. పేదల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడమే కాదు, వారి జీవితాల్లో శాశ్వత వెలుగులు నింపే కార్యక్రమాలద్వారానే నిజమైన సంక్షేమాన్ని అందించగలమన్న నమ్మకంతో ముందుకు సాగుతున్నాం. అభివృద్ధి ఫలాలను ప్రతి ఒక్కరికి చేర్చడమే మా పాలనకు ప్రాణం."

– సీఎం చంద్రబాబు

- ❑ ప్రతీ కుటుంబానికీ స్థిర ఆదాయం.. 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్' మిషన్
- ❑ వర్చువల్‌గా నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ❑ స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లతో 120 మంది కొత్త వ్యాపారులతో నెల్లూరులో తొలి అడుగు
- ❑ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ దుకాణాలు ఏర్పాటు చేస్తాం: సీఎం స్పష్టం
- ❑ నకిలీ మద్యానికి చెక్.. కొత్త యాప్ రాబోతోంది
- ❑ సూపర్ జీఎస్టీ.. ప్రజలపై భారం తగ్గిన రోజులు వచ్చేశాయ్
- ❑ ప్రముఖ ప్రాజెక్టుల ఊపిరితో నెల్లూరు అభివృద్ధి పథంలో
- ❑ నాణ్యమైన ఉచిత వైద్యం ఎందుకు అభ్యంతరం?
- ❑ వైసీపీ దుష్ప్రచారంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం

## అన్నపర్రు బీసీ హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై సీఎం సమీక్ష

- ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశం
- మంత్రి, అధికారులతో విద్యార్థుల ఆరోగ్య స్థితిపై మాట్లాడిన సీఎం
- ఐసీయూలో ఉన్న విద్యార్థిని ఎయిమ్స్‌కు తరలింపు
- శానిటేషన్, ఆహార నాణ్యతపై సీఎం సమగ్ర వివరాల విచారణ

## శ్రీ దుర్గమ్మ ఆలయ పాలక మండలి ప్రమాణస్వీకారం

- ◆ సీఎం ఆశయాలకు న్యాయం చేయాలి: పార్థసారథి
- ◆ భక్తుల శ్రేయస్సే లక్ష్యం: బొర్రా గాంధీ
- ◆ సేవల్లో నాణ్యత, భద్రతకు పెద్దపీట
- ◆ దసరా ఉత్సవాల్లోని సమిష్టి శక్తిని కొనసాగించేదిశగా చైర్మన్ సంకల్పం
- ◆ సామాన్య భక్తులకు ప్రాధాన్యతే ధ్యేయం: మంత్రి పార్థసారధి పిలుపు



# చిరు వ్యాపారమే పెద్ద మార్పుకు చిహ్నం!

## జీవితాలలో వెలుగులు నింపే ప్రభుత్వం.. అభివృద్ధి కోసం ప్రతి అడుగు: సీఎం చంద్రబాబు

- ప్రతీ కుటుంబానికీ స్థిర ఆదాయం.. 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్' మిషన్
- వర్చువల్‌గా నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లతో 120 మంది కొత్త వ్యాపారులతో నెల్లూరులో తొలి అడుగు
- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ దుకాణాలు ఏర్పాటు చేస్తాం: సీఎం స్పష్టం
- నకిలీ మద్యానికి చెక్.. కొత్త యాప్ రాబోతోంది
- సూపర్ జీఎస్టీ.. ప్రజలపై భారం తగ్గిన రోజులు వచ్చేశాయ్
- ప్రముఖ ప్రాజెక్టుల ఊపిరితో నెల్లూరు అభివృద్ధి పథంలో
- నాణ్యమైన ఉచిత వైద్యం ఎందుకు అభ్యంతరం?
- వైసీపీ దుష్ప్రచారంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం





**అమరావతి, అక్టోబరు 11(ఎల్లో సింగం):**

ప్రతీ కుటుంబానికి మెరుగైన ఆదాయం, జీవనోపాధి కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వన్ ఫ్యామిలీ– వన్ ఎంట్రప్రెన్యూర్ విధానంలో భాగంగా ప్రతీ ఇంటా చిరు వ్యాపారమో చిరు పరిశ్రమనో స్థాపించేలా పని చేస్తున్నామని సీఎం వెల్లడించారు. శనివారం నెల్లూరులోని మైపాడు గేట్ వద్ద ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను సీఎం అమరావతి నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.7 కోట్ల వ్యయంతో అత్యాధునికంగా ఈ దుకాణాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 30 మాడ్యులర్ కంటైనర్లతో 120 దుకాణాలను ఏర్పాటు చేసి వీధి వ్యాపారులకు స్థిర వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించింది. వీటిని వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు నేరుగా లబ్దిదారులైన దుకాణదారులతో మాట్లాడారు. అనంతరం సీఎం మాట్లాడుతూ..."నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్‌లో దుకాణాలు పొందిన 120 మంది ఇప్పుడు ఎంట్రప్రెన్యూర్‌లు అయ్యారు. 18 ఏళ్లకు పైగా వీధి వ్యాపారాలు చేసి ఇప్పుడు అత్యాధునిక దుకాణాలు పొంది వ్యాపారాలు చేస్తున్న మీ అందరికీ అభినందనలు తెలియచేస్తున్నాను.

మహిళలు, దివ్యాంగులు, వెనకబడిన వర్గాలకు ఈ దుకాణాలను అత్యంత పారదర్శకంగా కేటాయించాం. గతంలో అపరిశుభ్రమైన పరిస్థితుల్లో వ్యాపారాలు చేసుకునే స్థితి నుంచి ఇప్పుడు అత్యాధునిక దుకాణాల ద్వారా వ్యాపారం చేసుకునే సౌలభ్యం మీకు కలిగింది. కొనుగోలుదారులకు అన్ని వస్తువులూ ఒకే చోట లభించేలా ఈ స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ ప్రాంతం ఏర్పాటు అయ్యింది. ఎవరైనా ఒక వస్తువు కొనుగోలు చేయాలంటే ఎక్కడికీ వెళ్లకుండా ఒకే చోట ఉండేలా ఏర్పాటు చేయటం అభినందనీయం. రూఫ్ టాప్ సీటింగ్, వైఫై లాంటి ఏర్పాట్లు చేయటం సంతోషంగా ఉంది. ఈ వినూత్న ప్రయత్నం చేసిన మంత్రి నారాయణ, పురపాలక శాఖ, మెప్మా అధికారులను అభినందిస్తున్నాను. ఈ తరహా వినూత్న ఆలోచనలు, ప్రయత్నాలు మరిన్ని జరగాలి. అని ముఖ్యమంత్రి అన్నారు.

### ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా కూటమి కార్యక్రమాలు

కూటమి ప్రభుత్వం పేదలు, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా కార్యక్రమాలను అమలు చేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ద్వారా నెల్లూరుకు ముందుగానే దీపావళి వచ్చిందని.. ఈ వెలుగులు శాశ్వతం చేస్తామని సీఎం అన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇదే తరహాలో ఆధునిక దుకాణాలను ఏర్పాటు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. నెల్లూరు మైపాడు గేట్ వద్ద స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ఏర్పాటు చేసి తొలిసారి ఓ మంచి ప్రయోగం చేశామని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. 120 మంది చిన్నపారిశ్రామిక వేత్తలుగా మొదటి అడుగు వేశారని.. మీరు మరింతగా ముందుకెళ్లాలని సీఎం అభిలాషించారు. రాష్ట్రంలో డ్వాక్రా, మెప్మా సంఘాలకు చెందిన 1లక్ష మంది మహిళలను పారిశ్రా మిక వేత్తలుగా తయారు చేస్తామని అన్నారు.

### వీధి వ్యాపారాలు చేసే మాకు శాశ్వత దుకాణాలు: మహిళా లబ్దిదారులు

నెల్లూరు మైపాడు గేట్‌లో ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌లో దుకాణాలు దక్కించుకున్న మహిళలు అమితానందాన్ని వ్యక్తం చేశారు. మహిళా వ్యాపారులతో ముఖ్యమంత్రి అమరావతి నుంచి వర్చువల్‌గా మాట్లాడి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఈ స్మార్ట్ దుకాణాలు వారి జీవితాల్లో ఎలాంటి మార్పులు తెస్తాయన్న అంశాలను వారి నుంచే అడిగి తెలుసుకున్నారు. దుకాణాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. వినియోగదారు లకు అత్యుత్తమ సేవలు అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. వీధి వ్యాపారాలకు సైతం కిరాయి చెల్లించుకోలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తమకు ఈ దుకాణలు ఇచ్చి ఆదుకుని తమ జీవితాల్లో వెలుగులు నింపిందని లబ్దిదారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన సీఎం పేదలు, మధ్యతరగతి వారి జీవన ప్రమాణాలు పెంచేందుకే ప్రభుత్వం కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ లో దుకాణాలు పొందిన మహిళా వ్యాపారులు వాటి హక్కు పత్రాలను చేతుల్లో పట్టుకుని ముఖ్యమంత్రికి చూపించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ద్వారా నిత్యావసరాలతో పాటు వివిధ వస్తువుల ధరలు తగ్గాయని రెండు శ్లాబ్‌లతో ప్రజలపై భారం తగ్గిందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ నెల 16వ తేదీన ప్రధాని మోదీ కూడా కర్నూలుకు వచ్చి ఈ అంశాలను ప్రజలకు వివరిస్తారని ముఖ్యమంత్రి తెలిపారు.

### కల్తీ మద్యం గుర్తించేందుకు కొత్త యాప్

గత పాలనలో మద్యం విధానంలో చాలా అక్రమాలు చోటు చేసుకున్నాయని సీఎం అన్నారు. గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యంతో 30 వేల మంది ప్రాణాలు తీసి ఆడబిడ్డల తాళిబొట్లు తెంచారని ఆక్షేపించారు. రాష్ట్రంలో ఎవరు నకిలీ మద్యం తయారుచేసినా, విక్రయించినా వారికి అదే చివరి రోజు అవుతుందని సీఎం హెచ్చరించారు. ఇటీవల ములకలచెరువులో నకిలీ మద్యం తయారు చేసిన వారిని పట్టుకుని కేసులు పెట్టామని ..ఈ వ్యవహారంలో టీడీపీ వారున్నా ఉపేక్షించకుండా అరెస్టు చేసి కఠినంగా వ్యవహరించామని అన్నారు. కొందరు దీనిని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తూ శవరాజకీయాలు చేస్తున్నారని అన్నారు. తండ్రి చనిపోతే డ్రామాలా డారని.. బాబాయిని చంపేసి మాపై దుష్ప్రచారం చేయడం చూశామని వ్యాఖ్యా నించారు. నెల్లూరులో సాధారణ మరణాన్ని కూడా మద్యం తాగి చనిపోయా రంటూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. ప్రజలు కూడా ఫేక్ ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నకిలీ మద్యాన్ని గుర్తించేందుకు త్వరలోనే ప్రభుత్వం ఓ యాప్‌ను తీసుకురానుందని సీఎం ప్రక టించారు. అనుమానం ఉన్న ఎవరైనా మద్యం బాటిల్‌పై ఉన్న హోలో గ్రామ్ స్కాన్ చేస్తే వివరాలు తెలుసుకునేలా యాప్ రూపొందిస్తున్నట్టు వివరించారు.

### నాణ్యమైన ఉచిత వైద్యం అందిస్తే వైసీపీకి అభ్యంతరం ఏమిటి?

పీపీపీ విధానంలో కొత్తగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల్లో నాణ్యమైన ఉచిత వైద్యం అందిస్తే వైసీపీకి వచ్చిన అభ్యంతరం ఏమిటని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. పీపీపీలో నిర్మించే వైద్య కళాశాలల్లో నాణ్యమైన వైద్య సేవలతో పాటు 110 మెడికల్ సీట్లు అదనంగా పేద విద్యార్ధులకు అందుబాటులోకి వస్తాయని సీఎం స్పష్టం చేశారు. ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్న వ్యక్తులు వారికి అనారోగ్యం కలిగితే కార్పోరేట్ ఆస్పత్రులకు వెళ్తున్నారని.. కానీ పేదలకు మాత్రం ఉచితంగా నాణ్యమైన వైద్యం వద్దా అని నిలదీశారు. తాను ఏ పని చేసినా పేదలను దృష్టిలో ఉంచుకునే చేస్తానని, మంచి విద్య, వైద్యంతో పాటు ఆదాయం పెరిగేందుకు కృషి చేస్తానని అన్నారు.

గత పాలకులు అనుసరించిన విధానంతో ఆస్పత్రులు కడితే కనీసం 20 ఏళ్లు పడుతుందని అప్పటి వరకూ పేదలు ఇబ్బందులు పడాలా అని సీఎం ప్రశ్నించారు. పీపీపీ విధానంలో రెండేళ్లలోనే ఆస్పత్రులు అందుబాటులోకి వస్తాయన్నారు. యజ్ఞంలా చేస్తున్న మంచి కార్యక్రమాలకు విఘ్నాలు కల్పించే ప్రయత్నం జరుగుతోందన్నారు. నెల్లూరులో కృష్ణపట్నం, రామాయపట్నం, దుగరాజపట్నం పోర్టులతో పాటు దగదర్తి ఎయిర్ పోర్టు, బుల్లెట్ ట్రైన్ కనెక్టివిటీ లాంటి ప్రాజెక్టులు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలు ఎంపిక చేసుకున్న ప్రభుత్వానికి వారి సహకారం అవసరం అని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ హిమాన్షు శుక్లా సహా నెల్లూరు జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.









## అన్నపర్రు బీసీ హాస్టల్

# విద్యార్థుల ఆరోగ్యంపై సీఎం సమీక్ష



**అమరావతి, అక్టోబర్ 11(ఎల్లో సింగం):**

గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం అన్నపర్రు బీసీ బాలుర హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై మంత్రి సవిత, అధికారులతో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారు. విద్యార్థుల అనారోగ్య కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గుంటూరు జనరల్ ఆస్పత్రిలో 24 మంది విద్యార్థులు ఉన్నారని.. వీరిలో ఒక విద్యార్థికి ఇతర అనారోగ్య సమస్యలు కూడా ఉండడంతో ఐసీయూలో ఉంచి ప్రత్యేక వైద్యం అందిస్తున్నట్టు సీఎంకు అధికారులు వివరించారు. పెదనందిపాడు వైద్య శిబిరంలో చికిత్స పొందిన వారిలో ఇద్దరు మినహా అందరిని డిశ్చార్జ్ చేశామని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని సీఎం అడిగారు. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని మంత్రి తెలిపారు. ఐసీయూలో ఉన్న ఓ విద్యార్థికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని... అయితే నిపుణుల సూచనలతో ఆ విద్యార్థిని మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించినట్టు అధికారులు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పూర్తిగా మెరుగైన తర్వాతే ఆస్పత్రి నుంచి డిశ్చార్చ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్నపర్రు హాస్టల్లోని సౌకర్యాలు, ఆహారంలో నాణ్యత, మంచి నీటి సరఫరా వంటి అంశాలపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం అన్నపర్రు గ్రామంతో సహా హస్టల్లో శానిటేషన్ కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి సవిత తెలిపారు. ఫుడ్ పాయిజన్ వల్ల ఈ ఘటన జరిగిందని వైద్యులు ప్రాథమికంగా చెప్పారని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. నీటి, ఆహార నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబుకు పంపామని మంత్రి సవిత సీఎం దృష్టికి తెచ్చారు. ఆస్పత్రిలో ఉన్న విద్యార్థుల పరిస్థితిని తనకు ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేయాలని మంత్రి, అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆస్పత్రిలో ఉన్న విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేలా తాము చర్యలు తీసుకుంటున్నామని సీఎం భరోసా ఇచ్చారు.

# శ్రీ దుర్గమ్మ ఆలయ పాలక మండలి ప్రమాణస్వీకారం



- **సీఎం ఆశయాలకు న్యాయం చేయాలి: మంత్రి పార్థసారథి**
- **భక్తుల శ్రేయస్సే లక్ష్యం: బోర్రా గాంధీ**
- **సేవల్లో నాణ్యత, భద్రతకు పెద్దపీట**
- **దసరా ఉత్సవాల్లోని సమిష్టి శక్తిని కొనసాగించేదిశగా చైర్మన్ సంకల్పం**
- **సామాన్య భక్తులకు ప్రాధాన్యతే ధ్యేయం: మంత్రి పార్థసారథి పిలుపు**







విజయవాడ, అక్టోబర్ 12(ఎల్లో సింగం):

పవిత్ర ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి దేవస్థానానికి నూతన పాలక మండలి శనివారం ఉదయం ఘనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. రాజగోపురం సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి వీ.కె. సీనా నాయక్ ఆధ్వర్యంలో 16 మంది ట్రస్టీలు, ఒక ఎక్స్–ఆఫీషియో సభ్యుడు, ఇద్దరు ప్రత్యేక ఆహ్వానితులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జరిగిన బోర్డు సమావేశంలో సభ్యుల ఏకగ్రీవ అభిప్రాయంతో బొర్రా రాధాకృష్ణ (గాంధీ)ను పాలక మండలి చైర్మన్‌గా ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య – నూతన చైర్మన్ బొర్రా గాంధీతో పాటు ట్రస్టీలను అభినందించారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ, “ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు దుర్గగుడిని అత్యంత ప్రాధాన్యంగా చూస్తున్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా పాలక మండలి బాధ్యతాయుతంగా, పారదర్శకంగా పనిచేయాలి. సామాన్య భక్తుల అవసరాలకే ప్రాధాన్యం ఇవ్వాలి. ఇది కేవలం పదవి కాదు – సేవా ధర్మానికి నిదర్శనం కావాలి,” అని అన్నారు.

అనంతరం నూతన చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. “శ్రీ కనకదుర్గమ్మ ఆలయాన్ని దేశవ్యాప్తంగా ఆదర్శ దేవస్థానంగా తీర్చిదిద్దేందుకు మాస్టర్ ప్లాన్‌ను అమలు చేస్తాం. దసరా ఉత్సవాల్లో కనబడిన సమిష్టి శక్తిని కొనసాగించేందుకు కట్టుబడి ఉన్నాం,” అని పేర్కొన్నారు. ఈవో సీనా నాయక్ మాట్లాడుతూ, “భక్తులకు మరింత మెరుగైన సేవలందించేందుకు సమాచార కేంద్రాలు, బ్యాటరీ వాహనాలు వంటి ఆధునిక సదుపాయాలను ప్రవేశపెట్టనున్నాం,” అని వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, తంగిరాల సౌమ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు. మరోవైపు, నూతనంగా నియమితులైన ట్రస్టీ పద్మావతి ఠాకూర్ త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. భక్తుల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని పనిచేసే ఈ నూతన పాలక మండలి ఆలయ అభివృద్ధికి నూతన దిక్సూచి అవుతుందనే విశ్వాసం వ్యక్తమవుతోంది.

**కవిత శీర్షిక:**

# “దొరసాని”

*బందరు దొరసాని*
*బీసెంట్ కొచ్చింది*
*మృదువు, మృదువుగా*
*మున, మున వ్రేళ్ళని కొరుకుతూ*
*మనసుని జామ పండులా జారిపోయేలా చూసింది.*

*బందరు దొరసాని*
*బీసెంట్ కొచ్చింది*
*కనకంబరాల కళ్ళని తిప్పుతూ*
*మౌనంపట్టిన గుండె దడ, దడలని*
*కృష్ణానది అలల ప్రవాహంలా కదిలించింది.*

*బందరు దొరసాని*
*బీసెంట్ కొచ్చింది*
*పువ్వు, పువ్వుని*
*ముద్దు ఆడి*
*సువాసన పరిమళాలని పంచే*
*సీత కోక చిలకల సిగ్గు పడుతూ*
*తొలి తొలకరి చినుకుల పలకరించింది.*

*బందరు దొరసాని*
*బీసెంట్ కొచ్చింది*
*సప్తస్వరాలుగా గొంతుని సవరించి*
*నాద స్వరం నుండి ఉట్టి పడిన*
*సరిగమల, పదనిసల మోహ, మనోహర మాటల గారిడీలతో మతి పోగొట్టింది.*

*బందరు దొరసాని*
*బీసెంట్ కొచ్చింది*
*ధర్మవరం పట్టుచీర కట్టి*
*వసందైన, పండగైన పల్లె*
*సంప్రదాయ వస్త్ర భరణానికి శ్రీకారం చుట్టింది.*

*బందరు దొరసాని*
*బీసెంట్ కొచ్చింది*
*పొడవైన కురులని జడగా కట్టి*
*చౌరస్తా చౌకిలని బహు బాగుగా చెవులకి పెట్టి*
*కాశ్మీర్ కుంకుమ తిలకం నుదిటిన అద్దింది..*
*అందం అంబరాన్ని అంటింది.*

*బందరు దొరసాని*
*బీసెంట్ కొచ్చింది*
*పూస, పూసల దండని*
*తల్,తల్ మెరిసే నగలని అలంకరించి..*
*మచిలీపట్నం గాజులని తొడిగి*
*పెళ్లికి ముస్తాబైన నవ వధువులా నవ్వింది.*

*బందరు దొరసాని*
*బీసెంట్ కొచ్చింది*
*గుల్బర్గా గొలుసులని కాళ్ళకి కట్టి*
*మిడియంగా కన్ను రెప్పలని మినకరిస్తూ*
*బిడియంగా హంస లాగా నడకలు వేస్తూ*
*నవీన యుగానికి యువ రాణిని అంది.*

*అజంతా, ఎల్లోరా*
*గృహలలోని శిల్పం కదిలింది*
*గాంధార శిల్పకళ లోని*
*సౌందర్యం అదిరింది.*

*నయగారా జలపాతం లోని*
*జలకన్య కలవర పడింది*
*కార్టూన్ గీసిన బొమ్మలలో*
*అందాల రాక్షసి ఏడ్చింది.*

*దారహాసంగా, దర్జాగా*
*మధ మోహనంగా*
*స్వయం వరానికి వెళుతున్న*
*పాతపట్నం పూర్వపు రాజు తల*
*సిరిపురం పుచ్చకాయలా పేలింది*

*కరెంట్ తీగలపై వాలిన*
*కాకుల వింత చూపులని చూసి*
*సందంతా గుంపు కట్టిన*
*జనం గందరగోళాన్ని చూసి*

*ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తూ*
*బిగ్గర, బిగ్గరగా*
*బీసెంట్ కి వీడ్కోలు చెప్పి*
*బందరుకి సాదరంగా స్వాగతం పలికింది.*

**- టి. ముత్యాల సాయి**
**కవి, రచయిత**
**బిరుదు:సాహితీ రత్న, తిరుపతి జిల్లా**

# రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది

**-భారతదేశం బలమైన భవిష్యత్తు రైతు చేతుల్లోనే ఉంది**
**-ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ప్రోటీన్ అవసరాలను తీర్చడంలో భారతదేశం కీలక పాత్ర పోషించనుంది**
**-పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచి, దేశాన్ని ఆహార భద్రతలో స్వావలంబన దిశగా తీసుకెళ్లడం ప్రధానిమోదీ లక్ష్యం**
**-ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పీఎం ధన్ ధాన్య యోజన - పప్పుధాన్య ఆత్మనిర్భరత మిషన్**
**- ప్రారంభంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి**






గుంటూరు/అమరావతి,

రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది అని , కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలోని డబల్ ఇంజన్ సర్కార్ రైతులకు మేలు చేసే కార్యక్రమాల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. శనివారం గుంటూరు లాంలోని ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం కృష్ణా అడిటోరియంలో న్యూఢిల్లీ నుంచి ప్రధాని నరేంద్రమోదీ పీఎం ధన్ %-% ధాన్య కృషి యోజన మరియు పప్పు ధాన్య ఆత్మ నిర్భరత మిషన్ ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పీఎం ధన్ ధాన్య యోజన రైతుల ఆర్థిక శక్తివంతతకు దారితీస్తుందని, పప్పుధాన్య ఆత్మనిర్భరత మిషన్ ప్రోటీన్ భద్రతలో స్వయం సమృద్ధి దిశగా పెద్ద అడుగు అని ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా రూ. 42,000 కోట్లు విలువైన వ్యవసాయ, మత్స్య, పశు సంవర్ధక తదితర అనుబంధ రంగాలకు చెందిన ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా పీఎం ధన్ %-% ధాన్య కృషి యోజన ద్వారా దేశంలో 100 జిల్లాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి రైతులకు కేంద్ర ప్రభుత్వం 30 పథకాల ద్వారా ప్రోత్సాహాన్ని అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని, పంటల వైవిధ్యంతో రైతుల ఆదాయం రెట్టింపు లక్ష్యం అని, ప్రధాని మోదీ దృష్టిలో ప్రతి రైతు సమృద్ధి భవిష్యత్తు చిహ్నం అని చెప్పారు. పీఎం ధన్ %-% ధాన్య కృషి యోజనలో రాష్ట్రంలో ఎంపికైన అల్లూరి సీతారామరాజు, అనంతపురం, శ్రీ సత్య సాయి, అన్నమయ్య జిల్లాలలో రానున్న ఆరు సంవత్సరాలు అవస్థాపన సౌకర్యాలపై దృష్టిపెట్టి వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉత్పత్తుల పెంపు, నాణ్యతపై దృష్టి, పంట అనంతరం నష్టాలు తగ్గించడం ప్రధాన లక్ష్యంగా వివిధ పథకాల ద్వారా ప్రోత్సాహం అందిస్తారు అన్నారు. పప్పు ధాన్యాల ఉత్పత్తి-ఉత్పాదక పెంచటంపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటారు అని తెలిపారు. దేశంలో ఆహార ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించటం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆహార అలవాట్లు మారిన నేపథ్యంలో ప్రోటీన్ తో కూడిన పప్పు ధాన్యాలను ప్రజలకు అందచేయటానికి పప్పుధాన్యాల మిషన్ ద్వారా పప్పు ధాన్యాల సాగును ప్రోత్సహించనున్నారన్నారు.

**చివర గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**

రైతులు సాగుచేసిన పప్పు ధాన్యాలను చివర గింజ వరకు మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులకు అధిక దిగుబడి విత్తనాలు, ఆధునిక సాంకేతిక సాయం, మార్కెట్ అనుసంధానం లభించనుందని అన్నారు. ప్రతి ఎకరా రైతు ధనవంతుడవ్వాలనే సంకల్పంతో ఈ పథకాలు ప్రారంభించారని తెలిపారు. పంట నష్టాలకు భరోసా %-% మార్కెట్ సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతులు పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న రైతులను ఆనందంగా ఉంచడానికి అన్ని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి ముందుకు వెళుతున్నాం అన్నారు. రైతులు ఇబ్బంది పడకూడదని బర్లీ పొగాకును రూ.270 కోట్ల తో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయటం జరిగిందని, మామిడి ,కోకో , ఉల్లి ని మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు మేలు చేసిందన్నారు. రైతుల నుంచి సీసీఐ ద్వారా సక్రమంగా పత్తి కొనుగోలుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

**పంటల మార్పుకు రైతులు ముందుకు రావాలి**

రైతులు ఒకే విధమైన పంటలను సాగు చేయకుండా ప్రకృతి సాగు పద్ధతులను అవలంబించాలన్నారు. విదేశాలకు ఎగుమతులకు వీలుగా పంట ఉత్పత్తుల్లో నాణ్యతను పెంపొందించే సాగు విధానాలను పాటించాలన్నారు. రైతుల ఆదాయాన్ని రెండింతలు చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ అవసరమైన పూర్తి సహాయ సహకారాలను నిరంతరం అందిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రతి ఎకరా రైతు ధనవంతుడవ్వాలని, ధాన్య పంటలతో పాటు పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచి, దేశాన్ని ఆహార భద్రతలో స్వావలంబన దిశగా తీసుకెళ్లడం ప్రధాని గారి లక్ష్యం అని మంత్రి అన్నారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, పంటల వైవిధ్యాన్ని పెంచి, ఆదాయాలను రెట్టింపు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రైతు కష్టానికి గౌరవం ఇవ్వడం, మార్కెట్ సదుపాయాలు కల్పించడం, పంట నష్టాలకు భరోసా ఇవ్వడం ఇవన్నీ మా ప్రభుత్వ ప్రాధాన్యతలు అని తెలిపారు.

ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ రైతును రాజుగా చేయాలని గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని కార్యక్రమాలను అమలు చేస్తున్నారు అన్నారు. రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరలు అందించడంతో పాటు సకాలంలో ఎరువులు విత్తనాలను పంపిణీ చేస్తున్నారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు సమర్థవంతంగా పనిచేస్తున్నారన్నారు. రైతు కుటుంబ ఆదాయాన్ని రెండింతలు చేసేలా 2047 విజన్ విజన్ లో భాగంగా 360 డిగ్రీలో రైతులకు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రధానమంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఎక్స్అఫిషియో సెక్రటరీ బి రాజశేఖర్, ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామంజనేయులు, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉప కులపతి డా.ఆర్.శారద జయలక్ష్మి దేవి , పౌర సరఫరాల సంస్థ వీసీ అండ్ యండీ ఎస్.ఢిల్లీ రావు , వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా.మనజీర్ జిలానీ సామూన్ , సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఏ.పీ సీడ్స్ డైరెక్టర్ సతీష్ , పీషరీస్ కమిషనర్ రవి శంకర్ నాయక్ , ఆర్ వై ఎస్ ఎస్ సీఈఓ వై.రామారావు , ఉద్యాన శాఖ ఎడిహెచ్ సి.వి. హరినాథ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర రావు, ఉద్యాన శాఖ అధికారి రవీంద్ర బాబు, పశు సంవర్ధక శాఖ జేడీఏ సత్యనారాయణ , ఏ.పి.సి ఎన్ ఎఫ్ పీడీ రాజకుమారి, వ్యవసాయ శాఖ రాష్ట్ర అధికారులు , ఆచార్య ఎన్జీ రంగా విశ్వ విద్యాలయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## చలో రంపచోడవరం కార్యక్రమానికి ఆదివాసులందరూ తరలిరండి





దేవీపట్నం (ఎల్లో సింగం ప్రతినిధి):
ఈ నెల 13 వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,రంపచోడవరం ఐటీడీఏ ముందు జరిగే ర్యాలీ మరియు ముట్టడి కార్యక్రమానికి ఆదివాసులందరూ తరలి రావాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్,అదివాసీ హక్కులు ఉద్యోగాల సాధన కమిటీ సలహాదారు తెల్లం శేఖర్ పిలుపునిచ్చారు.ఈ దేవీ పట్నం మండలం,ఆర్ అండ్ ఆర్ కాలనీ గొందూరు గ్రామంలో జరిగిన సమావేశానికి ఆదివాసీ హక్కుల ఉద్యోగాల సాధన కమిటీ డివిజన్ ప్రెసిడెంట్ మడి మురళి దొర అధ్యక్షత వహించటం జరిగింది.ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు జీవో నెంబర్ మూడు పునరుద్ధరించి మరో కొత్త జీవో ప్రకటించి ఆదివాసీ నిరుద్యోగులకు100 శాతం ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని,తక్షణమే ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ ద్వారా తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాలు చట్టం ప్రకటించాలని,ఆదివాసీ నిరుద్యోగులకు 2025 జనరల్ డిఎస్సి లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడంతో ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.కావున ఐటీడీఏ బైలా ప్రకారం తక్షణమే ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని,మరియు షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలైన 1/59,1/70 చట్టం,పెసా చట్టం, 2013 పోలవరం భూ సేకరణ చట్టం మొదలైన చట్టాలు పట్టిష్టంగా అమలు చేయాలని ఈనెల 13వ తేదీన రంపచోడవరం ఐటిడిఏ నందు ధర్నా మరియు ర్యాలీ కార్యక్రమం శాంతియుతంగా జరుగుతుంది.కావున ఆదివాసులందరూ తప్పనిసరిగా వచ్చి ఆదివాసీల హక్కులు చట్టాలు పరిరక్షణ కోసం అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కులు ఉద్యోగాల సాధన కమిటీ మండల వైస్ చైర్మన్ చవలం విద్యాసాగర్ దొర,మిర్తివాడ సూరారెడ్డి,మిర్తివాడ సాయి కిరణ్ రెడ్డి,మడకం సూర్యకుమారి,శారపు నవీన్ కుమార్ దొర,మేదే శ్రీదేవి మొదలైన వారు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జన సైనికురాలు పండా వరలక్ష్మి



రంపచోడవరం ( ఎల్లో సింగం ప్రతినిధి):
గిన్నేపల్లి గ్రామం లో శుక్రవారం జనసైనికుడు కుంజం. బాపన్న దొర హఠాత్తుగా మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న జన సైనికురాలు పాండ వరలక్ష్మి వారి కుటుంబాన్ని పరామర్శించి మీకు ఏ కష్టం వచ్చినా జనసేన పార్టీ తరపునుండి మీ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని అన్నారు అదేవిధంగా అనుకోని సంఘటనలతో కుటుంబంలో కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబం సభ్యులకు శోక సంద్రంలో మునిగిపోవడం దురదృష్టకరమన్నారు బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసైనికులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నెల్లూరు సంతపేట మార్కెట్ ను పరిశీలించిన మంత్రి నారాయణ

- చిరు వ్యాపారులకు తాను ఎప్పుడు అండగా ఉంటామంటూ భరోసా
- మార్కెట్లో తన సొంత నిధులతో చేపడుతున్న ఆధునీకరణ పనులు మంత్రి పరిశీలన
- సంతపేట పాత దుస్తుల మార్కెట్లో అన్ని వసతులు కల్పిస్తామంటూ భరోసా
- మంత్రి నారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన వ్యాపారస్తులు





చిరువ్యాపారులను అన్ని విధాల ఆదుకునేందుకు తాను ఎప్పుడు ముందుంటానని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ భరోసా ఇచ్చారు. నెల్లూరు సంతపేటలో ఇటీవల అగ్నికి ఆహుతి అయిన పాత దుస్తుల మార్కెట్ ను టిడిపి శ్రేణులతో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు.వ్యాపారస్తులతోమాట్లాడారు ఏ కష్టం వచ్చినా తాను ఎప్పుడూ అండగా ఉంటాం అంటూ వారికి భరోసా ఇచ్చారు. అనంతరం మార్కెట్ సముదాయంలో అగ్నికి ఆహుతి అయిన దుకాణాలను తన సొంత నిధులతో మరమ్మతులు చేయిస్తున్న తీరును పరిశీలించారు. టిడిపి శ్రేణులకు, వ్యాపారులకు పలు సూచనలు చేశారు. సర్వం కోల్పోయి ఇబ్బందులు పడుతున్న తమను అన్ని విధాల ఆదుకుంటున్న మంత్రి నారాయణ కు వ్యాపారస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ సంతపేట మార్కెట్ సముదాయాన్ని 2014 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రారంభించడం జరిగిందన్నారు. దాంతో ఎంతోమంది చిరు వ్యాపారులకు జీవనోపాధి కలిగిందని తెలిపారు. అయితే దురదృష్టవశాత్తు ఇటీవల షాపులు అగ్నికి ఆహుతి కావడం వ్యాపారులకు జీవనోపాధి కలిగిందని తెలిపారు. అయితే దురదృష్టవశాత్తు ఇటీవల షాపులు అగ్నికి ఆహుతి కావడం బాధాకరమన్నారు. విషయం తనకు తెలిసిన వెంటనే అధికారులను, టిడిపి శ్రేణులను అలెర్ట్ చేసి సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అగ్నిప్రమాదంలో కాలిపోయిన షాపులు అన్నిటిని మరమ్మత్తులుచేయాలనిఆదేశించామన్నారు . శనివారానికి 90 శాతం పనులు పూర్తయ్యాయని, సోమవారం నుండి షాపులు పునః ప్రారంభమవుతాయని మంత్రి భరోసా ఇచ్చారు. చిరు వ్యాపారస్తుల కోరిక మేరకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా తన వంతు బాధ్యతగా చిరు వ్యాపారులకు తన సొంత నిధుల నుండి కొంతమేర నగదు అందజేసినట్లు మంత్రి నారాయణతెలియజేశారు.కార్యక్రమంలో కమీషనర్ నందన్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధా ,మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి ,రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాస్ ,టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు మామిడాల మధు ,సిటీ టీడీపీ మహిళా నేత కపిర రేవతి ,టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు .

---

## సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో 40 కుటుంబాలు చేరిక

-ఆదివాసీలకు ఎర్రజెండానే అండ

-పేద కుటుంబాల సంక్షేమమే సిపిఐ అజెండా

-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కెసింగం సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

లక్ష్మీదేవిపల్లి మండలం ఉమ్మడి బంగారుచెలక జిపి పరిధిలోని లక్ష్మి పురం గ్రామపంచాయతీ పరిధిలోని పలుగ్రామాల నుంచి 40కుటుంబాలవారు శుక్రవారం రాత్రి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. ఆర్లగండి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో లక్ష్మీపురం పంచాయతి మాజీ సర్పంచ్ వర్ష వసంత్, మాజీ ఉప సర్పంచి బాడిశ మోహనరావు, గ్రామపెద్దలు శంకర్, తాటి రాంబాబు, గోపాల్, సూర్య ప్రకాష్, నరేష్ తదితరులకు ఎర్ర కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీలో నివసిస్తున్న ఆదివాసీ కుటుంబాలకు సిపిఐలో అండ అని, వారికి అండగా నిలబడి సమస్యల పరిస్కారంకోసం కృషి చేస్తుంది ఎర్ర జెండానేని అన్నారు. సిపిఐ పట్టణాలకే పరిమితమై ఉండదని, పేదలు ఏ మారుమూల నివసించిన వారి సంక్షేమ భాధ్యతను సిపిఐ మోస్తుందన్నారు. పేదకుటుంబాల సంక్షంకోసమే సిపిఐ పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఏజెన్సీ గ్రామాలపై ప్రేత్యక ద్రుష్టి సారించి అభివృద్ధికి బాటలు వేస్తున్నారని, గత నాయకులు మారుమూల పల్లెలను పట్టించుకోకుండా మొకం చాటేసిన పరిస్థితులను గుర్తించిన ఏజెన్సీ ప్రజలు సిపిఐవైపు ఆకర్షితులవుతున్నారన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, మండల నాయకులు దార శ్రీనివాసరావు, కంటెం సత్యనారాయణ, జోగా రామయ్య, పారిపర్తి రాజు, జోగ రాజబాబు, రామస్వామి, పుల్లయ్య, కార్తీక్, నవీన్, మోహన్ ముత్తయ్య, రాజు, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

---

## నూతన అంబేద్కర్ విగ్రహం నిర్మాణం

### అంబేద్కర్ విగ్రహా కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన హోమ్ మంత్రి వంగాలిపూడి అనిత



వెదురుకుప్పం (ఎల్లో సింగం)

గంగాధరనెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పంమండలం దేవళం పేట గ్రామంలో భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన కారణంగా సంఘటన స్థలాన్ని చేరుకొని అదే స్థలంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రభుత్వ విప్ మరియు గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు మడకశిర శాసనసభ్యులుయం.ఎస్. రాజు సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవాయి విజయశ్రీ పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు సి ఆర్ రాజన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

---

## అర్హులకు అక్రెడిటేషన్ ఇవ్వాలి

- డిప్యూటీ డైరెక్టర్ ఎల్.రమేష్‌కు సత్కారం
- పాతకాలపు అనుభవాలు, సూచనలు పంచిన సీనియర్ జర్నలిస్టు
- అక్రెడిటేషన్ కమిటీలపై పునరాలోచన అవసరం
- గుంటూరు జిల్లా ఐ & పిఆర్ డిడికి నిమ్మరాజు వినతి

గుంటూరు, ఎల్లో సింగం

ప్రభుత్వ ఆదేశాలు, నిబంధనలను గౌరవిస్తూనే అర్హులైన పాత్రికేయులందరికీ అక్రెడిటేషన్ సౌకర్యం కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు కోరారు. సమాచార, పౌర సంబంధాల శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన తన చిరకాల మిత్రుడు ఎల్.రమేష్ ను గుంటూరులోని కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.ఈ సందర్భంగా నిమ్మరాజు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే అత్యధికంగా జర్నలిస్టులు వుండేవారని, 1981 నుంచి 1999 వరకు తాను 10 ఏళ్లపాటు అక్రెడిటేషన్ కమిటీ, దాడుల నివారణ కమిటీలలో సభ్యునిగా వ్యవహరించానని గుర్తుచేశారు. ఆ సమయంలో డీపీఆర్వోలుగా సేవలందించిన ఎ.విఠల్ రావు, ఎల్.స్వర్ణలత, ఎస్.లాల్ జాన్ తదితరులు, ఏఒక్కరు కూడా తనకు అక్రెడిటేషన్ కార్డు లేదనకుండా పాత్రికేయులకు ఎంతగానో సహకరించారని తెలిపారు. అలాగే నాటి కలెక్టర్లు, ఆర్టీసీ ఉన్నతాధికారులు సహకరించారు. సుదీర్ఘకాలం తర్వాత ఇపుడు కమిటీలు ఏర్పాటవుతున్నందున అర్హులకు జీవోలు అడ్డువస్తే ఆలోచించి, పరిశీలించి, తక్షణం తగిన నిర్ణయం తీసుకునే అవకాశం వుందన్నారు. గతంలో తాము ఇదే రీతిలో వ్యవహరించామని ఆయన పేర్కొన్నారు. 1999-2001 మధ్య తాను విశాఖపట్నంలో పనిచేస్తున్నపుడు తొలుత ఎ.వి.నరసింహులు, ఆపై ఎల్.స్వర్ణలత డీపీఆర్వోలుగా పనిచేస్తే, రమేష్ ఏపీఆర్వోగా పనిచేశారని నిమ్మరాజు గుర్తుచేశారు.



ఆ సమయంలో తాను అక్కడ కూడా అక్రెడిటేషన్ కమిటీ సభ్యునిగా పనిచేశానన్నారు. 1996లో ఏపీఆర్వోగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన రమేష్ 2004 వరకు విశాఖలోనూ, ఆపై డివిజనల్ పీఆర్వో, డీపీఆర్వో, అడిషనల్ డైరెక్టర్ గా గత నెల వరకు ఉత్తరాంధ్రలో పనిచేస్తూ జర్నలిస్టులతో సన్నిహితంగా మెలిగారని నిమ్మరాజు తెలిపారు. గత 35 ఏళ్లుగా కార్యాలయంలో వివిధ హోదాల్లో పనిచేస్తూ ఇటీవల కొంతకాలం ఇంచార్జ్ డీపీఆర్వోగా, ప్రతి జర్నలిస్టు కు సహకారిగా పనిచేస్తూ వచ్చిన డివిజనల్ పీఆర్వో శ్యామ్ ను ఈ సందర్భంగా నిమ్మరాజు అభినందించారు.

---

## దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 20 వరకు పొడిగింపు

విజయవాడ, ఎల్లో సింగం)

విజయవాడలోని ప్రభుత్వ డెంటల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదిక భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 20 తేది వరకు పొడిగించడం జరిగిందని ప్రభుత్వ డెంటల్ కాలేజ్ %డ% హాస్పిటల్ ప్రిన్సిపల్ డా. కె. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. డెంటల్ హైజినిస్ట్ ,డెంటల్ టెక్నీషియన్,డెంటల్ మెకానిక్ విభాగాలలో ఒక్కొక్క పోస్టునకు దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందని అన్నారు.టెక్నీషియన్,డెంటల్ మెకానిక్ విభాగాలలో ఒక్కొక్క పోస్టునకు దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందని అన్నారు.దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందని అన్నారు.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎంపిక కమిటీ (DSC) ద్వారా పోస్టులను భర్తీ చేయనున్నామన్నారు.ఈ నెల 20 వ తేదీ దరఖాస్తుల స్వీకరణ తుది గడువని, అభ్యంతరాల అనంతరం ఎంపిక కమిటీ ఈ నెల 27న తుది ఎంపికైన అభ్యర్థుల జాబితా ప్రకటించటం జరుగుతుందన్నారు.ఇతర వివరాలు, అర్హతలకు సంబంధించిhttps://gdchvja.in/ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచటం జరిగిందనిప్రభుత్వ డెంటల్ కాలేజ్ %డ% హాస్పిటల్ ప్రిన్సిపల్ ఆ ప్రకటనలో తెలిపారు.

# సమాజ ఆలోచన మారితేనే స్త్రీకి నిజమైన సమానత్వం"

## ఎమ్మెల్యే గళ్ళా మాధవి






భాష్యం విద్యా సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ గారి ఆహ్వానం మేరకు గుంటూరు గోరంట్లలోని భాష్యం సమతా మమతా క్యాంపస్‌లో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన "స్పార్క్ హర్ సమ్మిట్" కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి గారు విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారు మాట్లాడుతూ..."మహిళ సాధికారత కోసం ఉమెన్ సెంట్రిక్ కార్యక్రమాలు మాత్రమే కాకుండా పురుషులు కూడా ఈ చర్చల్లో భాగస్వాములు కావాలి. మహిళల పట్ల సమాజ దృక్పథం మారితేనే నిజమైన సమానత్వం సాధ్యమవుతుందన్నారు. "ప్రేరణ మనలో ఒక చిగురును నింపుతుంది కానీ మన గమ్యాన్ని చేరడానికి అవసరమైనది క్రమశిక్షణ. విద్య, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, కృషి ఎ ఈ నాలుగు గుణాలు ఉంటే ఎవరికీ అడ్డంకి ఉండదు. ప్రతి అమ్మాయి తనలోని సామర్థ్యాన్ని గుర్తించుకుని ధైర్యంగా ముందుకు సాగాలి. జీవితంలో ఎవరి తోనైనా పోల్చుకోవాల్సిన అవసరం లేదుబీ మన సొంత మార్గం మనమే సృష్టించుకోవాలి" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారు తెలిపారు.సోషల్ మీడియాలో ఆకర్షణలకు లోనవకుండా, సానుకూల ఆలోచనలతో సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువతకు సూచించారు. "సోషల్ మీడియా మనకు సహాయకం కావాలి కాని మనపై ఆధిపత్యం చెలాయించకూడదు" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ గారు, డీసీపీ కె.జి.వి. సరిత గారు, సిఎస్‌బి ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ మల్లవరపు బాలలత గారు, భాష్యం పేరమ్మ గారు, పేరమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా అల్లరిమూకలపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ హెూం మంత్రివర్యులు డా. అనితతో కలిసి సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ దేవాలంపేట అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారిని అవమానించిన దుశ్చర్యను తీవ్రంగా ఖండించారు.గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని దేవాలంపేట గ్రామంలో వై.ఎస్.ఆర్.సి.పి సర్పంచ్ మరియు అనుచరులు, మన దేశానికి దిశానిర్దేశం చేసిన డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి నిప్పు అంటించి తీవ్రంగా అవమానించిన ఘటన మన ప్రజాస్వామ్య వ్యవస్థకే సిగ్గుచేటు. అని అనిత వ్యాఖ్యానించారు.రాజ్యాంగాన్ని, సామాజిక న్యాయాన్ని అవమానించేలా వ్యవహరించిన ఈ వైకాపా అల్లరిమూకలపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి. అని చట్టం ముందు నిలబెట్టి, ఈ దుశ్చర్యకు పాల్పడిన ప్రతి ఒక్కరినీ శిక్షించాలి.అనిదీనికి నిరసనగా, గౌరవ ఆంధ్రప్రదేశ్ హెూం



మంత్రివర్యులు డా. అనితతో కలిసి సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ దేవాలంపేట అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు.

## ఆంధ్రప్రదేశ్ హెూంమంత్రి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికిన కూటమి ప్రభుత్వం నాయకులు మునిరత్నం రెడ్డి





రేణిగుంట (ఎల్లో సింగం)

రేణిగుంట విమానాశ్రయంలో స్వాగతం పలికిన చిత్తూరు జిల్లా టీడీపీ పార్లమెంట్ అధ్య క్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నియ కుల క్షత్రియ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ %ణతీ%.సీఆర్ రాజన్ కలిసి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నియ కుల క్షత్రియ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తిరుచానూరు 7 వ వార్డ్ నెంబర్ %ూ% ముని రత్నం రెడ్డి ఆహ్వానించారు

# గరుడవారది పై

## "సేఫ్టీ రైలింగ్,స్పీడ్ లిమిట్ గన్స్" ఏర్పాటు చేయండి!!

### బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి



ప్రమాదాలను నివారించాలని నవీన్ విజ్ఞప్తి చేశారు గరుడ వారధి పై 'స్పీడ్ లిమిట్ కెమెరా గన్స్" కారణంగా అతి వేగంగా వెళ్లే వాహనాలను "క్యాప్చర్" చేసి జరిమానా విధించేలా కఠిన చర్యలు చేపట్టాలన్నారు హైదరాబాద్ లోని పీవీ నరసింహారావు ఫ్లైఓవర్ పై వరుస ప్రమాదాలు జరగడంతో "సేఫ్టీ రైలింగ్" "స్పీడ్ లిమిట్ క్యాప్చర్ గన్స్" ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించారని దానికి సంబంధించిన ఫోటోలను నవీన్ టీటీడీ,జిల్లా ఎస్పీ నగరపాలక సంస్థ అధికారులకు పంపించడం జరిగిందన్నారు! గరుడ వారిది ఫ్లైఓవర్ పై వెళ్లే అన్ని వాహనాలు తూచా తప్పకుండా స్పీడు నియంత్రణ పాటించి ప్రమాదాలు,ప్రాణనష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు తగ్గట్టుగా మరిన్ని సూచిక బోర్డులను సైతం ఏర్పాటు చేయాలన్నారు, నవీన్ కుమార్ రెడ్డి బిజెపి నేత

తిరుపతి (ఎల్లో సింగం)

తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థంతో పాటు తిరుపతి నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం టిటిడి,స్మార్ట్ సిటీ, నగరపాలక సంస్థ నిధులతో నిర్మించిన "గరుడ వారధి" ఫ్లైఓవర్ పై జరుగుతున్న ప్రమాదాల కారణంగా సంవత్సర కాలంలో అనేకమంది ప్రాణాలు కోల్పోయారని నిన్న లక్ష్మీపురం సర్కిల్ వద్ద బుల్లెట్ ద్విచక్ర వాహనం గోడను ఢీ కొట్టి ఇద్దరు యువకులు ఫ్లైఓవర్ పైనుంచి కింద పడి ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమన్నారు! టిటిడి నగరపాలక సంస్థ స్మార్ట్ సిటీ సంయుక్తంగా యుద్ధ ప్రాతిపదికన గరుడ ఫ్లైఓవర్ కు ఇరువైపులా వెంటనే "సేఫ్టీ రైలింగ్" (సేఫ్టీ గార్డ్) తో పాటు "స్పీడ్ లిమిట్ కెమెరా గన్స్" ఏర్పాటు చేయాలని



## స్థానిక సంస్థల ఎన్నికలు సంసిద్ధం

## నిరుగట్టు నగేష్

చంద్రగిరి (ఎల్లో సింగం)



స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శీరా రమేష్ కుమార్ తో భేటీ అయిన తిరుపతి జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్.ఈరోజు విశాఖ పట్నం నందు ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శీరా రమేష్ కుమార్ స్వగృహం నందు గౌరవప్రధముగా తిరుపతి జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్ కలిసి తిరుపతి జిల్లాలో పార్టీ నిర్మాణం పైన అలాగే ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పార్టీ చేపడుతున్న కార్యక్రమాలు సమీక్షించి అనంతర%శీ% ఆంధ్రప్రదేశ్లో సమీపములో జరగనున్న స్థానిక సంస్థల్లో అన్ని స్థానాల్లో పార్టీ జిల్లా లో పార్టీ పోటీ చేయుటకు సన్నిద్ధ%శీ% కావాలని అ%శీ%దు కోరకు ప్రణాళికలు చేసుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు శీరా రమేష్ కుమార్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం మంచి అభ్యర్థులను ఎంపిక చెయ్యాలని సూచించారు.

# అసెంబ్లీలో ప్రవేశపెట్టిన

## పని గంటల పెంపు బిల్లును ఉపసంహరించాలి

**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**
పరిశ్రమలు మరియు ఫ్యాక్టరీల్లో 8 గంటల పని 13 గంటలకు పెంచుతూ అసెంబ్లీ సమావేశాల్లో బిల్లును ఆమోదించటాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ (ఎమ్ ఎల్ ) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు.పాలకొండ లో 13గంటల పని దినాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ (ఎమ్ ఎల్ )రెడ్ స్టార్ రాష్ట్ర కమిటీ వేసిన కరపత్రాన్ని విడుదల చేస్తూ, మాట్లాడుతూ,,బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలు రద్దుచేసి 4 లేబరు కోడ్ లను ఆమోదించింది. కోడ్ లు అమలుచేయాటంలో భాగంగానే మన రాష్ట్ర ప్రభుత్వం పనిగంటల పెంచి కార్మికులు శ్రమను యాజమాన్యాలు మరింత దోచుకోవడానికి అవకాశం కల్పించింది. ఎక్కువ సెలవులు పొందే విధంగా ఈ సవరణలు చేస్తున్నామని చెప్పటం కార్మికులను మోసగించటానికే. కర్నాటక బీజేపీ ప్రభుత్వం మొదటగా 2023లో ఫ్యాక్టరీల చట్టానికి సవరణలు చేసి పని గంటలు రోజుకి 12 చేసింది. వారానికి 48 గంటల పని కొనసాగుతుందని, వారంలోపే 48 గంటలు పూర్తయితే మిగతా రోజులు వేతనంతో కూడిన సెలవు దినాలుగా పరిగణించబడతాయని చెప్పింది. గుజరాత్ బీజేపీ ప్రభుత్వం 2025 జూల్కైలో 12 గంటల పని దినం బిల్లు పాస్ చేసింది. ఇదే దోవలో రాష్ట్రంలో టీడీపీ నాయకత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం నడుస్తోంది. కనీసం కార్మిక సంఘాలతో చర్చించకుండా నేరుగా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టటాన్ని వ్యతిరేకిస్తున్నాం. ప్రపంచం అంతా ఆమోదించిన 8 గంటల పని, 8 గంటలు కుటుంబం, సామాజిక కార్యక్రమాలు, 8 గంటలు విశ్రాంతి పద్ధతిని మార్పు చేయటాన్ని వ్యతిరేకిస్తూ, 1948లో పారిశ్రామిక చట్టం దేశంలో అమలు ప్రారంభమై నుండి ఎనిమిది గంటల పని దేశంలో అమలు జరుగుతుందని అంతటి చారిత్రకమైనటువంటి నిర్ణయాన్ని బిజెపి, కూటమి ప్రభుత్వం కార్మికులకు



ద్రోహం చేసే విధంగా ఎనిమిది గంటల పనిని 13 గంటలకు మార్చి రాత్రి డ్యూటీలో మహిళలను కూడా పనిచేయమని చెప్పడం అత్యంత దారుణం అయినా చర్య కుటమి ప్రభుత్వం పెంచిన పని గంటల బిల్లులు ఉపసంహరించు కోవాలని కార్మిక చట్టాలను హక్కులను కాపాడాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, పత్తిక మోహన్ రావు, బిడ్డక రామ్మూర్తి యువజన సంఘం నాయుకులు బీ,. చిరంజీవి, స్వర్ణ కుమారీ కార్మికులు రామన్న, ఆనంద్,

---

# రుయా ఆసుపత్రిలో తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి సిఐటియు డిమాండ్

## నేటి నుండి రిలే నిరసన దీక్షలు ప్రారంభించిన కార్మికులు

**తిరుపతి (ఎల్లో సింగం)**
రుయా ఆసుపత్రిలో దాదాపు 20 ఏళ్ల పైబడి నుండి పనిచేస్తున్నటువంటి కార్మికులను కొత్తగా కాంట్రాక్ట్ తీసుకున్నటువంటి పద్మావతి కంపెనీ కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడు టెండర్ తీసుకుని కేవలం వారం రోజులు మాత్రమే అయినది. ఎన్నో ఏళ్ల నుండి పని చేస్తున్నటువంటి కార్మికులను హఠాత్తుగా మీకు 50 సంవత్సరాలు పైబడింది మీరు రేపటి నుంచి పనిలోకి రాకూడదని కార్మికులను అర్ధాంతరంగా పనిలో నుంచి నిలిపివేశాడు.
దీనికి నిరసనగా కార్మికులు రుయా ఆసుపత్రి ప్రాంగణంలో నేడు శనివారం ఉదయం సిఐటియు ఆధ్వర్యంలో రిలే నిరసన దీక్షలు ప్రారంభించారు.
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రుయా ఆసుపత్రి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కే వేణుగోపాల్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి సుబ్రమణ్యం, సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు పి బుజ్జి, ఎం మాధవ్ ఈ కార్యక్రమంలో ప్రసంగించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుయా ఆసుపత్రి రాయలసీమ జిల్లాలోనే





తల మాణికంగా ఉన్న అతిపెద్ద ఆసుపత్రి 1260 బెడ్ల సామర్థ్యం గల ఆసుపత్రి 1260 బెడ్లకు దాదాపు 600 మంది పైచిలుకు కార్మికులు అవసరం ఉంటే కేవలం రెండు మూడు వందల మంది కూడా పనిచేసే పరిస్థితులు ఈ ఆస్పత్రిలో లేదు. సమస్యల వలయంలో రుయా ఆసుపత్రి ఉన్నది.సమస్యలు పరిష్కరించాల్సింది పోయి మరికొన్ని సమస్యలు పెంచే విధంగా అక్కడ పరిస్థితులు పరిణామాలు పోయి మరికొన్ని సమస్యలు పెంచే విధంగా అక్కడ పరిస్థితులు పరిణామాలు జరుగుతున్నాయని అన్నారు.
గత 20 ఏళ్ల నుండి పనిచేస్తున్నటువంటి కార్మికులను అనుభవం కలిగి ఉన్న కార్మికులను పనులు చేయకపోతే పనులలో ఏమైనా లోపాలు ఉంటే సరిదిద్దుకోమని చెప్పాలి పనిచేయడం లేదంటే తొలగించాలి తప్ప బాగా పనిచేస్తున్నటువంటి కార్మికులను కరోనా సమయంలో ఒక్కొక్క కార్మికుడు కార్మికురాలు 10 వార్డులు 12 వార్డులు శ్రమించి పనిచేసిన అనుభవం కలిగినటువంటి కార్మికులను అర్ధాంతరంగా తొలగించడం చట్ట విరుద్ధం అన్యాయం అని తెలిపారు.
కాంట్రాక్టర్ ఏది అనుకుంటే అది చట్టం కాదని కాంట్రాక్టర్ రాసుకున్న ఎం ఓ యు కార్మిక చట్టం కాదని కార్మిక చట్టం ప్రకారం కాంట్రాక్ట్ కార్మికుడు 60 సంవత్సరాల వరకు పనిచేయచ్చని ఈ విషయాన్ని కాంట్రాక్టర్ తెలుసుకోవాలి ప్రశ్నించారు.
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలు ఉంటే ఈ రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల వయసు 50 సంవత్సరాలు దాటితే పని చేయకూడదని ఏ చట్టంలో ఉందని, ఆ రకంగా ఏ ప్రభుత్వము తీర్మానం చేయలేదని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న భాస్కర్ నాయుడు తీరు సరైన విధానం కాదని తన వైఖరి మార్చుకొని తొలగించిన 50 మంది కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకొని యధాతధంగా పనుల్లో కొనసాగించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వి ప్రభాకర్ తొలగించిన కార్మికులు లక్ష్మమ్మ, బి రాణి, వై లక్ష్మమ్మ, ఎస్ బిబి, పి సుబ్రహ్మణ్యం, పి రామ్మూర్తి, కే సుబ్రహ్మణ్యం, పి లక్ష్మీదేవి, కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కే వేణుగోపాల్ రుయాఆసుపత్రి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్

---

# బాలికల అభ్యున్నతి విద్య ద్వారానే సాధ్యం



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
బాలికల భవిష్యత్ వారి అభ్యున్నతి విద్యాద్వారానే సాధ్యమని ,బాలికలు విద్యావకాశాలు అందిపుచ్చుకునేల వారిని ప్రోత్సహించాలని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవ నేపథ్యంలో శనివారం ఇందిరమ్మకాలనీ లో నివాసముంటున్న సంచార జాతుల కుటుంబాలకు చెందిన బాలికలకు వారి తల్లిదండ్రులకు బాలికల చదువు .. భవిష్యత్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా బాలిక దినోత్సవ గోడ పత్రికలను ప్రదర్శించారు. చదువుకోవడం పిల్లల హక్కని వారిని చదివించటం తల్లిదండ్రుల బాధ్యతని అన్నారు. స్వాతంత్ర్యం పొందుకొని ఏళ్ళు గడుస్తున్నా ఇంకా పూర్తి స్థాయిలో బాలికలకు చదువు అందటం లేదన్నారు. బాలికలు విద్యావంతులు కాలేక పోతే సమాజం అభివృద్ధి చెందదని అన్నారు. అలాగే సమాజం బాలిక ల హక్కులను పరిరక్షించాలన్నా రు.వారిపై లైంగిక వేధింపులు ఆపాల న్నారు. ఆడబిడ్డను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం చదువునిద్దాం అని పిలుపునిచ్చారు. వీరితో పాటు సమాజ సేవకులు జగదీష్, తల్లులు, బాలికలు పాల్గొన్నారు.

---

# చంద్రగిరి మండలం కొటాల గ్రామానికి చెందిన వచ్చవా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరం

## మృతి చెందిన వచ్చవా పార్థివదేహాలకు పూలమాలవేసి నివాళులర్పించిన పులివర్తి వినీల్



వచ్చవా కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపిన పులివర్తి వినీల్ చంద్రగిరి మండలం పరిధిలోని కొటాల పంచాయతీ కొటాల గ్రామానికి చెందిన వచ్చవా మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ స్థానిక నాయకులతో కలసి వచ్చవా పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# చిత్తూరు లో సూపర్ జి ఎస్ టి ,సూపర్ సేవింగ్

## ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

### జి ఎస్ టి 2.0 ద్వారా ధరల తగ్గింపు పై వినియోగదారులకు అవగాహన కల్పించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు

చిత్తూరు,( ఎల్లో సింగం)
జి ఎస్ టి 2.0 ద్వారా ధరల తగ్గింపు పై వినియోగదారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ సూచించారు. శనివారం చిత్తూరు పట్టణం జ్యోతిరావు పూలే బిసి భవన్ లో కమర్షియల్ ట్యాక్స్ ఆధ్వర్యం ఏర్పాటు చేసిన సూపర్ జి ఎస్ టి – సూపర్ సేవింగ్ ఎగ్జిబిషన్ ను చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు నగర కమిషనర్ నరసింహ ప్రసాద్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్య మానవుడికి మేలు కలిగేలా జి ఎస్ టి 2.0 ద్వారా పన్ను విధానంలో సంచాలనాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు.
వినియోగదారులకు ప్రయోజనం కల్గించే విధంగా జిఎస్టిని నాలుగు శ్లాబుల నుంచి రెండే శ్లాబులకు పరిమితం చేయడం జరిగిందన్నారు. సామాన్యులు ఉపయోగించే 99 శాతం వస్తువులను 5 శాతం శ్లాబు పరిధిలోకి చేర్చారని, ఎలక్ట్రానిక్ పరికరాలు, వాహనాలను 18 శాతం పరిధిలోకి తెచ్చారని, ఆరోగ్యభీమాపై పన్నును పూర్తిగా తొలగించారని తెలిపారు. దీని వల్ల సామాన్య ప్రజలకు అవసరమైన ముఖ్యమైన వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని వివరించారు. ఈ ప్రయోజనాలను ప్రజలకు వివరించేందుకు సూపర్ జిఎస్టి–సూపర్ సేవింగ్స్ పేరుతో నెలరోజుల పాటు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాలు నుంచి జిల్లా వరకు అన్ని స్థాయిల్లో భారీ ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ప్రజలకు చైతన్యం కల్గించేందుకు కృషి చేస్తున్నామన్నారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి నేత సునీల్ చౌదరి,జిఎస్టి జాయింట్ కమిషనర్ ఎ.రవీంద్ర నాథ్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్



జిఎస్టి పి.మహేష్ కుమార్, దీప్తి అసిస్టెంట్ కమిషనర్ బి. శ్రీనివాసులు రెడ్డి, టీమ్ మెంబర్లు ఏ.రాజగోపాల్ రెడ్డి, నాగరాజులు, నాగరాజులు, సునీల్ కుమార్, డీకే హరిప్రసాద్, ఎన్ రణవీర్, కే.భార్గవ్, పి.శోభన, సంబందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేఎస్ఆర్ రైస్ మిల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





ఏలూరు అక్టోబర్ 11 ఎల్లో సింగం ప్రతినిధి
య్యలగూడెం మండలం పొంగుటూరు గ్రామంలో కేఎస్ఆర్ రైస్ మిల్‌ను రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించిన పోలవరం శాసనసభ్యులు బాలరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధికి ఇలాంటి యూనిట్లు దోహదపడతాయని, రైతులకు మంచి మద్దతు ధరలు లభించేలా పరిశ్రమలు ముందుకు రావాలని అన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఈ మిల్ ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, కూటమి పార్టీల మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, జిల్లా నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రేష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం




శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి అక్టోబర్ 11:-
శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండల కేంద్రం కుమ్మరి బంజరి వద్ద గల శ్రేష్ట ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీనివాస్ శామ్యూల్ మరియు రమ్య శామ్యూల్, ఆధ్వర్యంలో నెల్లిమర్లలో గల %ఎశ్రీఎం% మెడికల్ కళాశాల వారి కంటి వ్యాధి నిపుణులు స్త్రీల వ్యాధి నిపుణులు చెవి ముక్కు గొంతు వ్యాధి నిపుణులు ఎముకల వ్యాధి నిపుణుల సహకారంతో నేడు మెగా వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ శామ్యూల్ మాట్లాడుతూ నేడు నా తండ్రి బొద్దు త్రినాధరావు జ్ఞాపకార్థం కొత్తవలస గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని ఇప్పటికే తాను తన భార్య ఇద్దరూ కలిసి శ్రేష్ట ఫౌండేషన్ అనే అనాధ పిల్లల హాస్టల్ నిర్వహించటం జరుగుతుందని ఇప్పటికే గిరిజన గ్రామాలలో పలుమార్లు మెగా వైద్య శిబిరాలు నిర్వహించటం జరిగిందని రానున్న రోజుల్లో తన సేవలు ఇలానే కొనసాగిస్తామని అన్నారు మెగా వైద్య శిరాన్ని పరిశీలించిన ఎస్ ఐ లు మాట్లాడుతూ తమతోపాటు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ సామ్యూల్ అనాధ ఆశ్రమం స్థాపించి మెగా వైద్య శిబిరాలు నిర్వహించటం ఇటువంటి సేవలు చేయటం చాలా సంతోషంగా ఉందని అన్నారు



## నూతన టీడీపీ మండల అధ్యక్షుడు గా బాధ్యతలు చేపట్టిన మండల అధ్యక్షులుకి శుభాకాంక్షలు తెలియచేసిన జనసేన పార్టీ అధ్యక్షులు సైనికులు






దేవీపట్నం అక్టోబర్ 11 ఎల్లో సింగం ప్రతినిధి):
రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం టీడీపీ పార్టీ నూతన మండల అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన గోళ్ళ చంటిబాబు ప్రధాన కార్యదర్శి కీర్తి గంగారాజు లను కలిసి మర్యాద పూర్వకంగా అభినంధనలు తెలియచేసిన దేవీపట్నం మండలం జనసేన పార్టీ కార్యవర్గం రానున్న రోజుల్లో కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని సమస్యను కలిసి ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రతి సమస్యను దేవీపట్నం మండలం జనసేన పార్టీ కార్యవర్గం రానున్న రోజుల్లో కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని సమస్యను కలిసి ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రతి సమస్యను పరిష్కరించుకోవడానికి కృషి చేయాలని గోళ్ళ చంటిబాబు గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు చారపు వెంకటరాయుడు,ఉపాధ్యక్షులు కర్రి మహేష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి కొమరం దొరబాబు,ఎస్టీ సెల్ అధ్యక్షుడు కుంజం శ్రీనివాస్ దొర,సీనియర్ నాయకులు కట్టమూరు వీరబాబు,డివిటి ఆంజనేయులు,మట్టా కాపు,తాళ్లూరు పవన్ కుమార్ రెడ్డి,కొండ్ల సురేష్ రెడ్డి, అయినవిల్లి భద్రం,పిఎన్ మూర్తి,కొత్తపల్లి సతీష్,తాటి రాజేష్,టి అంజి బాబు,మరియు టిడిపి మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్ రావు గారు సొసైటీ చైర్మన్ మాగాపు బాబురావుగారు,పల్లపాటి నాగేశ్వరరావు గారు, జొన్నల శ్రీనుగారు,రామకృష్ణ గారు,మొదలైన కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# ప్రభుత్వం బీసీ కులాల రిజర్వేషన్ పై పెట్టిన దృష్టి

- ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల రిజర్వేషన్ పై ఎందుకు పెట్టట్లేదు
- స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది
- ఏజెన్సీ ప్రాంత ఎస్సిల రిజర్వేషన్ తొలగించడం రాజ్యాంగ వ్యతిరేక చర్య
- గొల్లపల్లి దయానందరావు, బొమ్మెర శ్రీనివాస్ ఖండించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్ .పాలన సౌలభ్యం కోసం పేరుపడ్డ తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడ్డ ఎస్సీ కులాలకు రాజ్యాంగపరమైన రాజకీయ రిజర్వేషన్ ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు దామాషా ఆధారంగా అమలు చేయకపోవడం రాజ్యాంగ వ్యతిరేక చర్యగా భావిస్తున్నామని ఖండించారు.ట్రేడ్ యూనియన్ జాతీయ నాయకులు మరియు షెడ్యూల్ కులాల హక్కుల పోరాట జేఏసీ గౌరవ సలహాదారు గొల్లపల్లి దయానందరావు.అదేవిధంగా షెడ్యూల్ కులాల హక్కుల పోరాట జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.కొత్తగూడెం సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం శనివారం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు స్థానిక ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు లేకుండా జనరల్ లో కలిపి తప్పిదం చేసిందని.అదే విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్ 42 శాతం అమలు చేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు రాజ్యాంగం కల్పించిన స్థానిక రిజర్వేషన్ మేమెంతో మాకంత రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో ప్రభుత్వాలు వివక్షత,ఆంక్షలు విధించడం రాజ్యాంగ వ్యతిరేక చర్యగా ఖండిస్తున్నామన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో అత్యధిక నిరు ద్ పేదలు దళితులేనని ఆవేదన వ్యక్తం చేశారు.2023




అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల సమస్య పరిష్కరిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి దాటివేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ హక్కులు పేద ప్రజలకే దక్కాలన్నదే రాజ్యాంగ సూత్రమని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే ద్వారా నీతో కొనసాగితే వచ్చే ఎన్నికల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఆయుధం ఓటు ద్వారానే బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో భూమి పుత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుకూసపాటిశ్రీనివాస్,తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు ఎస్డి రషిదు,షెడ్యూల్ కులాల హక్కుల పోరాట రాష్ట్ర జేఏసీ కోకన్వీనర్ వేల్పుల భాస్కర్,ఇండికాపల్లి శంకర్, మంద వెంకటేశ్వర్లు,కన్నం చంద్రయ్య,సలిగంటి కొమరయ్య, స్వామి ,రాజకుమార్,వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వారి దయ సింగరేణి కార్మికులకు శ్రీ రామ రక్షా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయములోని మహా అన్నదానం కార్యక్రమమును కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు అధ్యర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ %ఓ% డైరెక్టర్ (ప్లానింగ్ %ఓ% ప్రాజెక్ట్స్) కే. వెంకటేశ్వర్లు పాల్గొని జనరల్ మేనేజర్ కార్యాలయములోని అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలను ఆచరించి అనంతరము వారు మహా అన్నదానం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా సింగరేణి ప్రాంతాలన్నిటిలోకి మత సామరస్యానికి ప్రతీక అని, ఒకరిని ఒకరు గౌరవిస్తూ అన్నీ మతాల వారు అన్ని పండుగలను కలిసి జరుపుకునే సంప్రదాయం చాలా గొప్పదని అన్నారు. దసరా సందర్భంగా దేవీ నవరాత్రులను ముగించుకొని కొత్తగూడెం ఏరియాలోని ప్రతీ గని / డిపార్ట్మెంట్ లలో సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేసుకొని అందరినీ ఆహ్వానించి మనమంతా ఒక్కటే అని ఐక్యత ను చాటడమే ఈ మహా అన్నదానం భోజనాల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.అనంతరం దసరా ఉత్సవాల సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు ఇతర విభాగాల అధిపతులు, అధికారులతో పాటు కార్మికులతో కలిసి సహపంక్తి భోజనాలకు హాజరై భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జీఎంతో పాటు కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఏఐటియూసి వైస్ ప్రెసిడెంట్ కే. రాములు, ప్రతినిధ్య సంఘం ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్, అధికారుల సంఘం (సిఎంఓఏఐ) జనరల్ సెక్రెటరీ ఏ.ఉపేందర్ బాబు, కార్పొరేట్ నుండి డైరెక్టర్స్ తో పాటు వివిధ విభాగాల అధిపతులు, జీఎం (సిపిపి) ఏ.మనోహర్, జీఎం (ఈ%ఓ%ఎం) ఎన్. దామోదర రావు, జీఎం (ఈ%ఓ%ఎం) అండర్ గ్రౌండ్ మైన్స్ వై. రఘురామి రెడ్డి, జీఎం (క్వాలిటి) కొత్తగూడెం రీజియన్ జే.వి.రమణ, జీఎం (సేఫ్టీ) కొత్తగూడెం రీజియన్ కే.జి. తివారీ, జీఎం (పర్సనల్) వెల్ఫేర్ %ఓ% సిఎస్ఆర్ జీ.వి. కిరణ్ కుమార్, హెచ్ఓడి (పర్సనల్) ఈఈ ఏ.జే.ఎం. మురళీధర్ రావు, ఎస్ఓటు డైరెక్టర్ (ఆపరేషన్స్) బి. రవీందర్, ఎస్ఓటు డైరెక్టర్ (ప్లానింగ్%ఓ% ప్రాజెక్ట్స్) సబ్బాని లక్ష్మణ్, కొత్తగూడెం ఏరియా ఎస్ఓ టు జీఎం జీ.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణరాజు, ఏజీఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఇతర కొత్తగూడెం ఏరియాలోని విభాగాల అధిపతులు, అధికారులు యూనియన్ ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, సూపర్వైసర్, ఉద్యోగులు కాంట్రాక్ట్ ఉద్యోగులు కొత్తగూడెం పరిసర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ను కలిసిన మాజీ హెూంశాఖ మంత్రి



నందిగామ ఎల్లో సింగం రిపోర్టర్

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ను కలిసిన మాజీ హెూంశాఖ మంత్రి వసంత నాగేశ్వరరావు . హైదరాబాద్ లో ఆర్ కృష్ణయ్య స్వగృహానికి విచ్చేసిన వసంత నాగేశ్వరరావు ని సాదరంగా స్వాగతించారు. అనంతరం వసంత నాగేశ్వరరావు తన స్వగ్రామమైన ఐతవరం ఎత్తిపోతల పథకానికి రహదారి నిర్మాణం కోసం అవసరమైన రూ 72 లక్షల రూపాయల నిధులను రాజ్యసభ నిధుల నుంచి మంజూరు చేయాలని ఆర్ కృష్ణయ్య కి విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించారు. అనంతరం కృష్ణయ్య వసంత నాగేశ్వరరావు ని శాలువాతో ఘనంగా సత్కరించారు.

## బీజేపీ సీనియర్ నాయకుడి మృతి పార్టీకి తీరని లోటు



హొళగుంద ఎల్లో సింగం న్యూస్

బీజేపీ సీనియర్ నాయకుడు బడిగేరు జక్కనచారి(72) మృతి పార్టీకి తీరని లోటు అని బిజెపి పార్టీ నాయకులు ఈ సుధా ప్రసాదు చిదానంద లు అన్నారు ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ జక్కన్న చారి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. పార్టీలో ఉండి పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు బిజెపి పార్టీ కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు ఆయన మృతి చెందాడని విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్పార్టీలో ఉండి పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు బిజెపి పార్టీ కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు ఆయన మృతి చెందాడని విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్, కూటమి నాయకులు తిప్పయ్య, పంపాపతి, దుర్గయ్య, వీరన్న గౌడ్, గ్రామ పెద్దలు నివాళు లర్పించారు.

## విజయవాడలో శ్రీ దుర్గా మల్లేశ్వరి దేవస్థాన బోర్డు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహెూత్సవంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

విజయవాడ, ఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ దుర్గా మల్లేశ్వరి దేవస్థాన బోర్డు డైరెక్టర్లుగా నియమితులైన ఇద్దరు మహిళలు శనివారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్లపల్లి రమాదేవి మరియు మన్నెం కళావతి ఈ పదవులకు ఎంపికై, విజయవాడలోని శ్రీ దుర్గా దేవి ఆలయంలో జరిగిన మహెూత్సవంలో ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరై, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కోలుసు పార్థసారథి , శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా కూటమినేతలతో కలసి ఇరువురినీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన ప్రమాణ స్వీకార మహెూత్సవం ఆలయ ప్రాంగణంలో భక్తి భావంతో నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "శ్రీ దుర్గా మల్లేశ్వరి దేవస్థానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అత్యంత ప్రాచుర్యం పొందిన ఆలయాల్లో ఒకటి. దీని బోర్డు సభ్యులుగా



నియమితులైన రమాదేవి మరియు కళావతి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తారని ఆశిస్తున్నాను. తంగిరాల సౌమ్య ఇరువురినీ శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, కూటమి నేతలు, భారతీయ జనతా పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు,స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి

- రూ.2.80కోట్లతో పట్టణ ప్రధాన రహదారుల పునర్నిర్మాణం
- సింగరేణి నిధులతో చేపట్టనున్నపనులు
- పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో గతపాలకుల నిర్లక్ష్యానికి గురైన ప్రధాన రహదారులను పునర్నిర్మించాలని, మరమత్తులు చేయాలని స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఎట్టకేలకు ఫలించింది. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంతో పలుమార్లు సమావేశమై రహదారుల సమస్యను వివరించడంతో పునర్నిర్మించాలని, మరమత్తులు చేపట్టేందుకు సింగరేణి యాజమాన్యం సుముఖత వ్యక్తం చేసింది. ఈ మేరకు శనివారం పోస్టాఫీసు-రోడ్డు, సింగరేణి హాస్పిటల్ రోడ్డు, బస్టాండు-త్రిమాత టెంపుల్ రోడ్లను సింగరేణి, మున్సిపల్, విద్యుత్, భగీరథ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే కూనంనేని పరిశీలించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పోస్టాఫీసు సెంటర్ నుంచి హేమచంద్రాపురం వరకు, సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి సింగరేణి ప్రధాన ఆస్పత్రి, అదేవిధంగా సింగరేణి మెయిన్ స్టోర్స్ వరకు మూడు రోడ్లను యుద్ధ ప్రాతిపదికనే పునర్నిర్మాణ పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ మూడు రోడ్ల నిర్మాణంకోసం సంస్థ ద్వారా రూ. 2.80కోట్లు మంజూరయ్యాయని, పనులను కొద్దిరోజుల్లోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కూనంనేని తెలిపారు. రెండో దఫాగా బస్టాండు సెంటరు నుంచి త్రిమాత టెంపుల్ వరకు రోడ్డు పునర్నిర్మాణం, రోడ్డు వెడల్పు, బస్టాండు గేట్ సెంటర్లలో హైమాస్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. సంస్థ ద్వారా నిధులు రాబట్టేందుకు నాలుగు నెలలుగా కృషి జరుగుతోందని, యాజమాన్యంపై వత్తిడి తెచ్చిన ఫలితంగా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రోడ్ల పరిశీలనలో కూనంనేని వెంట జిల్లా కార్యదర్శి ఎస్ కె నగర కమిషనర్ సుజాత, సింగరేణి, ట్రాన్స్కో, మిషన్ భగీరథ అధికారులు సూర్యనారాయణ, రాజేంద్రప్రసాద్, సాంబశివరావు, రంగస్వామి, సాయి, ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు వంగ వెంకట్, రత్నకుమారి, ధర్మరాజు, ముదెత్తుల శ్రీనివాస్, నిర్మల, భాగ్యలక్ష్మి, అమీర్ తదితరులు ఉన్నార

# నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ముఠా అరెస్ట్

**సుమారు ఒక కోటి పదకొండు లక్షల రూపాయల విలువ గల 222 కిలోల ప్రభుత్వ నిషేదిత గంజాయిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ మరియు అశ్వారావుపేట పోలీసులు**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

అశ్వారావుపేట . శనివారం ఉదయం 08:30 గంటల సమయంలో అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని.ఎస్.ఎల్. టి. పేపర్ బోర్డు సమీపం లోని జంగారెడ్డి గూడెం రోడ్ నందు విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తగూడెం టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు అశ్వారావుపేట పోలీసులు వాహన తనిఖిలు చేపట్టగా,అనుమానాస్పదంగా జంగారెడ్డిగూడెం వైపు నుండి అశ్వారావుపేట వైపు నకు పారిపోతున్న షిఫ్ట్ డిజైర్. కారును వెంబడించి కొద్ది దూరంలో ఆపి విచారించగా హైదరాబాద్ కు చెందిన A1)ఊంగరాల సరిన్ కుమార్ (ట్రాన్స్పోర్టర్)A,2)బెల్లంపల్లికి చెందిన బాబర్ ఖాన్ (ట్రాన్స్పోర్టర్) లు గా గుర్తించి వారి car లో ఉన్న 222 కిలోల బరువు గల 111 ప్యాక్కెట్ల నిషేదిత గంజాయిని స్వాదినం చేసుకోవడమైనది. A3)విశాఖపట్నం నకు చెందిన పంగి శ్రీను ( సప్లయర్) వద్ద 4 లక్షల రూపాయలకు కొనుగోలు చేసి, A6)మహారాష్ట్ర రాష్ట్రం నాగపూర్ కు చెందిన ఇంతియాజ్ ( రిసీవర్) కు ఎక్కువ మొత్తానికి అమ్మడానికి వెళ్తుండగా పోలీస్ వారు పట్టుకోవడమైనది. స్థానిక సంస్థల ఎన్నికల నేపద్యంలో వాహనాల తనిఖీలు ఎక్కువగా ఉన్నాయని భావించి A1-సరిన్ కుమార్ స్నేహితులైన A-4 హైదరాబాద్ కు చెందిన ఎండీ. ఫీరోజ్ (పైలట్ ) & A5) హైదరాబాద్ కు చెందిన సంతోష్ (పైలట్ )లు ఇట్టి గంజాయి వాహనానికి ఇన్నోవా కారు ను పైలట్ వాహనంగా గా కూడా పెట్టుకున్నారు.

గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వాహనాన్ని చాకచక్యంగా పట్టుకున్న అశ్వారావుపేట పోలీసు అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ అశ్వారావుపేట పోలీసు అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

పట్టుబడిన నిందితులపై ఆశ్వారావుపేట పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్. 250/2025, అండర్ సెక్షన్ : 8(C) r/w 20(b)(ii)(C), 27(A),29 అఫ్. ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ క్రింద సీఐ నాగరాజు రెడ్డి కేసు నమోదు చేయడం జరిగింది.గంజాయిని తరలించడానికి ఉపయోగించిన వాహనం మారుతి స్విఫ్ట్ డిజిరే కారు నెం : AP 09 BV 5868,మరియు నిందితులు ఉపయోగించిన సెల్ ఫోన్లు/నగదు: రెండు సెల్ ఫోన్ లు, జిఓ రూటర్ మరియు, %=o%.4000 రూపాయల నగదును కూడా స్వాదీనం చేసుకోవడం జరిగింది.ఇద్దరు నిందితులు అరెస్ట్ చేయడమైనది,మరో నలుగురు పరారీలో వున్నారు.అరెస్ట్ అయినవారిలో A1 పై గతములో రెండు.ఎన్. డి. పి.ఎస్ .కేసులు కూడా కలవు.

**పట్టుబడిన నిందితుల వివరములు**

A1). హైదరాబాద్ కు చెందిన ఊంగరాల సరిన్ కుమార్ (ట్రాన్స్పోర్టర్)
A2). బెల్లంపల్లి కి చెందిన బాబర్ ఖాన్ (ట్రాన్స్పోర్టర్)

**పరారీలో ఉన్న నిందితుల వివరములు**

A3). విశాఖపట్నం నకు చెందిన పంగి శ్రీను ( సప్లయర్)
A4). హైదరాబాద్ కు చెందిన md. ఫీరోజ్ (పైలట్ )
A5). హైదరాబాద్ కు చెందిన సంతోష్ (పైలట్ )
A6). మహారాష్ట్రా నాగపూర్ కు చెందిన ఇంతియాజ్ (రిసీవర్)

వాహన తనిఖీలలో పాల్గొన్న అధికారులు. టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్,రామారావు మరియు అశ్వారావుపేట ఎస్సై రామ్మూర్తి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పాల్వంచ సొసైటీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

**రైతు సమస్యలపై కలెక్టర్ కు వివరించిన సొసైటీ అధ్యక్షులు కొత్వాల తోపాటు పాలకవర్గం సభ్యులు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ.సహకార సంఘం కార్యాలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం సందర్శించారు. రైతుల వద్ద నుండి పాల సేకరణ కేంద్రం, విజయ డైరీ ద్వారా కేంద్ర ఏర్పాటు, సొసైటీ భవన పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ రైతుల వద్ద నుండి పాల సేకరణ కేంద్రం, విజయ డైరీ ద్వారా కేంద్ర ఏర్పాటు, సొసైటీ భవన పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు తోపాటు పాలకవర్గం సభ్యులు రైతు సమస్యలపై కలెక్టర్ కు వివరించారుఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు, సీఈఓ లక్ష్మీనారాయణ, లక్ష్మి, రురల్ ఆర్ ఐ నళిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హొళగుంద ధనాపురం 27 కి.మీ. రోడ్డు రెండు దశాబ్దాల నరకయాత్రకు అంతం పలకండి

## ఎస్‌డీపీఐ ఆవేదన, ఆక్రోశం




హొళగుంద ఎల్లో సింగం న్యూస్

హొళగుంద నుండి ధనాపురం వరకు 27 కిలోమీటర్ల రోడ్డు కేవలం రోడ్డు కాదు అది ప్రజల రక్తమాంసాలతో, కన్నీటితో, ఆవేదనతో నిండిన 'మరణ రహదారి గత రెండు దశాబ్దాలుగా ఈ రోడ్డు గుంతల గోతంగా, ప్రజల జీవితాలను నాశనం చేస్తూ, వారి కలలను చిదిమేస్తోందని ఎస్ డి పి ఐ రాష్ట్ర కార్యదర్శి ఎన్ సుభాన్ అన్నారు ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ రైతుల శ్రమ ధారాసారంగా, విద్యార్థుల భవిష్యత్తు బీడుగా, గర్భిణీల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ రోడ్డుపై ప్రయాణం ఒక పీడకల! ఈ ఘోర అన్యాయాన్ని చూస్తూ అధికారులు, రాజకీయ నాయకులు కన్నెత్తి చూడకపోవడం ప్రజల గుండెల్లో బరువైన శిలలా మారింది. ఎస్‌డీపీఐ పార్టీ తరపున గుండెలవిసే ఆక్రోశంతో, ఆవేదనతో డిమాండ్ చేస్తున్నాము . డబుల్ లైన్ రోడ్డు నిర్మాణం వెంటనే ప్రారంభించండి ఈ రోడ్డును ప్రజల జీవనాడిగా మార్చండి!ఈ రోడ్డు ప్రజల గుండెల్లో రక్తసిక్త గాయం!నరకయాత్ర: హొళగుంద నుండి ఆదోని వరకు ప్రతి రోజూ రైతులు తమ కష్టార్జిత ఉత్పత్తులతో, సామాన్యులు కొనుగోళ్ల కోసం, విద్యార్థులు ఉన్నత విద్య కోసం, గర్భిణీలు వైద్యం కోసం ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్నారు. కానీ, గుంతలు, దుమ్ము, రాళ్లతో నిండిన ఈ 27 కి.మీ. మార్గం ప్రతి అడుగూ భయం, బాధ, నిరాశతో నింపుతోంది. ఈ రోడ్డు ప్రయాణం కాదు ప్రాణాలతో చెలగాటం ప్రాణాల బలి ఈ రోడ్డుపై జరిగే యాక్సిడెంట్లలో అనేక కుటుంబాలు ప్రియజనాలను కోల్పోయాయి. గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి చేరుకునేలోపు దారిలోనే ప్రసవ బాధలతో ప్రాణాలు కోల్పోతున్నారు. ఒక తల్లి, ఒక శిశువు జీవితం ఈ రోడ్డు నిర్లక్ష్యం వల్ల గాలిలో కలిసిపోతుంటే, అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు? విద్యార్థుల భవిష్యత్తు ఈ గుంతల్లో చిదిమిపోతోంది!వాణిజ్య స్తంభన హొళగుంద మండలం రైతులు, వ్యాపారులు, చిన్న వ్యాపారాలు ఈ రోడ్డు దీనస్థితి వల్ల నాశనమవుతున్నాయి. అభివృద్ధి గురించి గొప్పలు చెప్పే ప్రభుత్వం, ఈ ప్రాథమిక సౌకర్యాన్ని ఎందుకు విస్మరిస్తోంది? ఈ రోడ్డు ప్రజల జీవనాడి కాదా?ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం: ప్రజల ఆవేదనను ఎవరు వింటారు?ఎస్‌డీపీఐ పార్టీ తరపున గత కొన్నేళ్లుగా ఈ రోడ్డు నిర్మాణం కోసం అధికారుల గుమ్మాలు తొక్కాము, రాజకీయ నాయకులకు అర్జీలు అందించాము. ఒక నెల క్రితం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డేలో సబ్-కలెక్టర్‌కు కంప్లైంట్ రిజిస్టర్ చేశాము. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, చీఫ్ సెక్రటరీ, ఆర్%డ%బీ మినిస్టర్, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సబ్-కలెక్టర్, ఆర్%డ%బీ అధికారులకు రిజిస్టర్డ్ పోస్ట్‌లు పంపించారు. కానీ, మా గొంతు ఎవరూ వినలేదు! ప్రజల కన్నీళ్లు, ఆక్రోశం ఈ అధికారులకు ఎందుకు కనిపించడం లేదు?ఆర్%డ%బీ అధికారులు "7 కోట్లతో గుంతలు పూడ్చి, గ్రావెల్ వేస్తాము" అని చెప్పడం ప్రజల గాయాలపై ఉప్పు చల్లినట్లు ఉంది! గత ప్రభుత్వ హయాంలో 65 కోట్లతో డబుల్ లైన్ రోడ్డుకు టెండర్ సాంక్షన్ అయినప్పటికీ, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అవినీతి, రాజకీయ జోక్యం వల్ల పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఇప్పుడు 7 కోట్లతో ఈ 27 కి.మీ. రోడ్డును నిర్మించడం సాధ్యమా? ఇది ప్రజలతో దగా, మోసం, ద్రోహం! 65 కోట్ల నిధులతో డబుల్ లైన్ రోడ్డు నిర్మాణాన్ని డిమాండ్ చేస్తున్నాము ఇది ప్రజల హక్కు!మా ఆవేదన అన్నారు ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్‌గా కొత్తగా నియమించబడిన వైకుంఠం జ్యోతి ముఖ్యంగా కోరుకుంటున్నాము. ప్రజల చిరస్థాయి కోరికైన ఈ డబుల్ లైన్ రోడ్డు కోసం మీరు వాస్తవిక చర్యలు తీసుకోవాలి. రాజకీయాలకు మించి ప్రజా సంక్షేమాన్ని ప్రాధాన్యత ఇవ్వండి అన్నారుఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ ఎస్‌డీపీఐ పార్టీ తరపున ఈ 'మరణ రహదారి' సమస్య పరిష్కారం కాకుండా మా పోరాటం ఆగదు! ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే, ప్రజలతో కలిసి భారీ ఆందోళనలు, రాస్తా రోకోలు, చట్టపరమైన పోరాటాలతో ఈ అన్యాయాన్ని ఎదురిస్తాము. ఈ రోడ్డును మరణ మార్గం నుండి జీవన మార్గంగా మార్చండి ప్రజల ప్రాణాలు, ఆశలు, కలలు మీ చేతుల్లోనే ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్‌డీపీఐ పార్టీఆలూరు అసెంబ్లీ నియోజకవర్గం ఉపాధ్యక్షులు కే సలాం, అల్లబకష్, కార్యదర్శి అబ్దుల్ రెహ్మాన్,హఫీజ్ , అస్లం కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు రైతులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

---

## కొత్తవలస మండలంలో ఉన్న మద్యం ఎటువంటి నకిలీ మద్యం లేదు

### ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలంలో ఉన్న మద్యం దుకాణాలలో ఎటువంటి నకిలీ మద్యం లేదని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్.జి.యస్. రాజశేఖర్ నాయుడు. పత్రికా విలేకరుల ప్రకటనలో తెలిపారు ఇటీవల రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశానుసారం కొత్తవలస ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల అన్ని మద్యం షాపులను మరియు అనుమానస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి కొత్తవలస స్టేషన్ పరిధిలో ఎటువంటి అక్రమ మద్యం లేదని నిర్ధారణకు వచ్చామని రాష్ట్ర ప్రభుత్వం నెల్లిమర్ల డిపో నుండి సరఫరా చేస్తున్న మద్యం అందుబాటులో ఉందని ప్రజల ఆరోగ్యానికి మరియు ప్రభుత్వ ఆదాయానికి చేటు చేసే ఎటువంటి చర్యలను ఉపేక్షించం. అని సోషల్ మీడియాలో కానీ మరోవిధంగా గానీ నిరాధార ప్రచారాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే ఎవరైనా నకిలీ మద్యం అమ్మకాలకు పాల్పడితే ఉపేక్షించబోమని అటువంటి వారిపై మనీ గా ఉంటుందని అనుమానం వచ్చిన ప్రతి ప్రాంతంలో దాడులు చేస్తామని తెలిపారు




## గుడిమెట్ల గ్రామంలో త్రాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చొరవతో సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులు..



చందర్లపాడు ఎల్లో సింగం

మండలం లో గుడిమెట్ల గ్రామంలో గత వైసిపి పాలకుల నిర్లక్ష్యంతో పీ డబ్ల్యు ఎస్ స్కీము కింద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నడపబడుతున్న రక్షిత మంచినీరు ఫిల్టర్ బెడ్ మూలపడటంతో గ్రామస్తులు త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ఉన్నా కూడా త్రాగునీటి కోసం తిప్పలు పడుతున్న గ్రామ ప్రజల సమస్యను గ్రామస్తులు ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య దృష్టికి తీసుకువచ్చారు.ఈ విషయం తెలుసుకున్న వెంటనే తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , స్థానిక క్రిక్స్ బయో ఇతనల్ కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపి,ఫిల్టర్ బెడ్ రీప్లేస్మెంట్ కోసం రూ.5 లక్షల నిధులను వారం రోజులలోనే గ్రామ సర్పంచ్ ఖాతాలో జమ చేయించి గ్రామ సర్పంచు మరియు కూటమినేతలతో కలిసి ఈరోజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య 5 లక్షల రూపాయల చెక్కును వారి కార్యాలయంలో గ్రామస్తులకు అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గ్రామ ప్రజల తరపున క్రిక్స్ బయో ఇతనల్ కంపెనీ యాజమాన్యానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే గుర్తించి పరిష్కార దిశగా చర్యలు తీసుకున్న తంగిరాల సౌమ్య ప్రజాప్రయోజన దృక్పథాన్ని గ్రామ ప్రజలు ప్రశంసిస్తూ, వారంరోజుల వ్యవధిలోనే త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కూటమి నేతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## GST పై ప్రజలకి అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి



శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం వియ్యం పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారి వేణుగోపాల కృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది ప్రజలకి ప్రజారోగ్యాన్ని దృష్టి లో పెట్టుకొని కూటమి ప్రభుత్వం సూపర్ జి. ఎస్. టి. నీ 18%నుండి 0%కి 18%నుండి 5%కి తగ్గించినట్లు వియ్యంపేట,ముసిరాం, తుమ్మికాపల్లి,, దేవాడ, రామలింగాపురం,, వీరభద్రపురం, నిమ్మలపాలెం, ఉత్తరాపల్లి సచివాలయాల పరిధిలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ. ఆరోగ్య బీమా 0%, అత్యవసర మందులు ఆక్సిజన్ సిలిండర్స్, కిడ్నీ, గుండె, సంబంధిత వ్యాధులున్న వారికి మందులు, డైయాబెటిక్ రోగులకు డ్రై ఫ్రూట్స్, డైయాబెటిక్ ఫుడ్, జిమ్, పరికరాలు, కంటి దృష్టి కాంటాక్ట్ లెన్స్, కంటి ఆపరేషన్ పరికరాలు, థర్మామీటర్స్ గ్లూకోమీటర్స్, సాధారణ మందులు పై 18%నుండి 5% కి %+%% తగ్గించినట్లు తెలిపారు. ముఖ్యంగా అంత్యవసర మందులు, డ్రెస్సింగ్ కాటన్, బ్యాండేజ్, ఆరోగ్య జీవిత బీమా పాలసీ 0%కి తగ్గించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ. ఓ.నరసింహారావు, పి. హెచ్. ఎన్. జగదాంబ, హెచ్. వి., పద్మావతి , హెచ్. ఎస్. ఈశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, సచివాలయం సిబ్బంది,ఎం. ఎల్. హెచ్. పి. లు. ఏ. ఎన్. ఎమ్స్. ఆశ వర్కర్స్ పాల్గొన్నారు

# చిత్తూరులో మెగా ఉచిత వైద్య శిబిరం

- చిత్తూరు పి వి కే ఎన్ కళాశాల ప్రాంగణంలో మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన చిత్తూరు ఎం పి. దగ్గుమళ్ళ ప్రసాదరావు
- కార్పొరేట్ వైద్య నిపుణులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహణ.ఉచిత మందుల పంపిణీ
- చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ
- బెంగళూరు, హైదరాబాద్ లాంటి నగరాల నుండి వచ్చిన వైద్య నిపుణుల ద్వారా ఉచితంగా వైద్యం
-ప్రతి 3 లేదా 6 నెలలకు ఒక సారి వైద్య శిబిరం ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం కృషి
-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు, 11(ఎల్లో సింగం)

పేదలకు కార్పొరేట్ వైద్య నిపుణుల ద్వారా ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించడం జరిగిందని చిత్తూరు ఎం పి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పేర్కొన్నారు. శనివారం చిత్తూరు పట్టణం పి వి కే ఎన్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆముద, చూడా చైర్మన్ కటారి హేమలత, నగర డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఆర్డీవో శ్రీనివాసులు, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, జడ్పీసి ఈవోరవికుమార్,అధికారులు, చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ , జిల్లా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎం పి దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ చిత్తూరు పట్టణంలో జిల్లా యంత్రాంగం కృషితో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకునే స్థితిలో లేని పేద వారికి మెరుగైన ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. శిబిరంలో రెయిన్ బో, ఐ ఫౌండేషన్, అరవింద్ ఐ ఆసుపత్రుల లాంటి కార్పొరేట్ ఆసుపత్రులకు చెందిన వైద్యులు ద్వారా వైద్యం అందించడంతో పాటు మందులు, కళ్ళ అద్దాలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాల్లో ఆర్థోపెడీషియన్, న్యూరాలజిస్ట్ లు, ల్యాబ్ డయోగ్నసిస్ట్ లు, గైనకాలజిస్ట్ లు, కంటికి సంబంధించిన వైద్యులు,



జనరల్ మెడిసిన్ వైద్యులు, కార్డియాలజిస్ట్ లు, ఈసీజీ, అల్ట్రా సౌండ్ టెక్నీషియన్ లు పాల్గొన్నారన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య శిబిరం ద్వారా బెంగళూరు, హైదరాబాద్ నగరాల నుండి వచ్చిన కార్పోరేట్ వైద్య నిపుణుల ద్వారా ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరం ఏర్పాటులో జిల్లా యంత్రాంగం నుండి డి ఎం అండ్ హెచ్ ఓ, డి ఆర్ డి ఏ, డ్వామా పి డి లు, చిత్తూరు ఆర్డిఓ లు కృషి చేశారన్నారు. చిత్తూరు పట్టణం పరిసరాల ప్రాంతాల నుండి సుమారు 4 వేల మంది ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారని ఆశిస్తున్నామన్నారు. కార్పోరేట్ వైద్య నిపుణుల ద్వారా గుండె, నరాలు, కంటి సమస్యలతో పాటు బి పి, షుగర్ లాంటి సమస్యలకు ఉచిత వైద్యం అందించడం తో పాటు ఉచితంగా మందుల పంపిణీ జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలు 3 లేదా 6 నెలలకు ఒక సారి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో, సుధారాణి, డి సి హెచ్ ఎస్ పద్మాంజలి, మున్సిపల్ కమిషనర్, నరసింహ ప్రసాద్, ఇతర వైద్య సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# రోడ్డు పనులకు శంకుస్థాపన....

## ఎస్.ఏ.ఎస్.సి.ఐ నిధుల నుండి తెర్లాం రోడ్డుకు రూ4.5 కోట్లు, ఆకులకట్ట రోడ్డుకు రూ2.9 కోట్లు మంజూరు..

### ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి - తెర్లాం రోడ్డు పనులను ఎమ్మెల్యే బేబినాయన,బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు లు శనివారం ఉదయం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ బొబ్బిలి నియోజకవర్గం లో ఎప్పటినుంచో ఉన్న రోడ్డు సమస్య లకు పరిష్కారం దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు చెప్పారు.

పారాది వంతెన పనులు పూర్తికానందున, వర్షా కాలంలో భారీ వాహనాలను అలజంగి, తెర్లాం మీదుగా మళ్ళించవలసి వస్తుం దనే కారణంగా బొబ్బిలి - తెర్లాం మరి యు "బొబ్బిలి పట్టణ" రోడ్డు పనులు ప్రారంభించలేదని పలుమార్లు విలేకరు ల సమావేశంలో తెలియజేయడం జరి గిందని అన్నారు. ఇప్పుడు వర్షాలు తగ్గు ముఖం పట్టినందున,ముందుగా బొబ్బి లి - తెర్లాం రోడ్డు (రేజేరు మీదుగా) పనులకు శంకుస్థాపన చేయడం జరి గిందని ఎమ్మెల్యే బేబినాయన తెలిపా రు.అతి





త్వరలో ఎస్.ఏ.ఎస్.సి.ఐ నిధు లు రూ4.5 కోట్లతో ఈ రోడ్డు పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం పినపెంకి - ఆకులకట్ట మధ్య రోడ్డు పనులకు ఎమ్మెల్యే బేబినాయన శంకుస్థాపన చేశారు.ఈ రోడ్డుకు రూ. 2.9 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపా రు, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబా సిడర్లు ను ఎమ్మెల్యే బేబినాయన సత్క రించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పారాది వంతెన మరమ్మత్తుల సాకుతో అరకొర పనులు చేసి ప్రజాధనాన్ని వృథా చేశారే తప్ప, శాశ్వత పరిష్కారానికి ఏనాడూ ప్రయత్నం చేయలేదని అన్నారు. బొబ్బిలి నియోజకవర్గం ప్రజలకు తాను మాటయిచ్చిన విధంగా, ప్రతి రోడ్డు సమస్యను పరిష్కరిస్తానని, అలాగే, ప్రధాన రహదారుల సమస్య పరిష్కారం అయిన తరువాత, ప్రతి గ్రామాన్ని అను సంధానం చేసేలా రోడ్లను నిర్మిస్తానని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వ హణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ,బాడంగి మండల టీడీపీ అధ్యక్షుల తెంటు రవి, అలజంగి సర్పంచ్ ప్రతినిధి రేజేటి బుజ్జి, టీడీపీ సీనియర్ నాయకులు బడే జానీ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు, కార్య కర్తలు, రోడ్ల భవనాల శాఖ అధికారులు పాల్గొన్నారు...

## తాగునీటి రిజర్వాయర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి

విజయవాడ, ఎల్లో సింగం

పశ్చిమ నియోజకవర్గంలోని యానాదుల కాలనీ కొండ ప్రాంతంలో నిర్మించిన తాగునీటి వాటర్ రిజర్వాయర్ ను శనివారం ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రారంభించారు. భీమన వారి పేటలో ప్రజలు తాగునీటి అవసరాలు తీర్చుడానికి వీఎంసి జనరల్ ఫండ్స్ తో రూ 1 కోటి 70 లక్షలతో వాటర్ రిజర్వాయర్, మెట్లు, పైపులైన్ల నిర్మాణం చేపట్టారు. 455 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి ట్యాంకు ద్వారా భీమన్న వారి పేట, అప్పలస్వామి కళాశాల , యానాదుల బజార్, లంబాడి పేట తదితర కాలనీలకు పూర్తిస్థాయిలో తాగునీరు సరఫరా చేయనున్నట్లు ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు.ఈ కాలనీలకు పూర్తిస్థాయిలో తాగునీరు సరఫరా చేయనున్నట్లు ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు.కార్యక్రమంలో దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా , టీడీపీ సీనియర్ నాయకులు గుర్రం కొండ,46 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పోతినీడి లోకేష్, బాదర్ల శివ, బీ ఎస్ కే పట్నాయక్,మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి కూటమి నేతలు పాల్గొన్నారు.



# బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

**-స్పెషల్ జ్యుడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు**

**-ప్రపంచ బాలిక దినోత్సవం అక్టోబర్ 11**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ టౌన్. తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్, పాల్వంచ లో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు బాలికల పట్ల సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలు, వివక్ష, భద్రతా లోపాలు వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు అవగాహన అవసరమని తెలిపారు. బాలికల విద్య, వైద్యసేవలు, పోషణ, రక్షణ వంటి హక్కులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని






పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించడం వెనుక ఉద్దేశం, బాలికల హక్కుల పరిరక్షణతో పాటు సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పడమే అని తెలిపారు. సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గోపికృష్ణ మాట్లాడుతు ప్రతీ బాలిక తన ప్రతిభతో సమాజంలో మార్పుకు దారితీయగలదని చెప్పారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల సమయస్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలలు లేదా బాలికలు ప్రమాదంలో ఉన్నప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా అత్యవసర నంబర్లు 100, 112 ద్వారా సమాచారం ఇవ్వాలని బాలికలకు కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాలల భద్రతలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ భాగం మాధవరావు, సి డబ్ల్యూ సి మెంబర్ సాదిక్ పాషా , కళాశాల ప్రిన్సిపల్ పి.అనురాధ, వైస్ ప్రిన్సిపల్ ఆర్.సంగీత, అధ్యాపకులు పుష్ప, రమ్య,సునీత విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## గుడిమెట్ల గ్రామ ప్రజలకు అండగా నిలిచిన డైనమిక్ లీడర్ ఏపీ ప్రభుత్వ విప్

## గుడిమెట్ల సర్పంచ్ ఆళ్ల సైదమ్మ

చందర్లపాడు ఎల్లో సింగం రిపోర్టార్

మండలం లో గుడిమెట్ల (రామన్నపేట) గ్రామ సర్పంచ్ ఆళ్ల సైదమ్మ మాట్లాడుతూ ు గత వైసీపీ ప్రభుత్వంలో స్థానిక రాజకీయ దుర్వినియోగం కారణంగా తాను, తన కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురైందని, తమపై తప్పుడు కేసులు పెట్టి సర్పంచ్ హక్కులను సైతం హరించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ల అరాచకాలకు ఎదురు నిలిచిన సమయంలో తాము అన్యాయం ఎదుర్కొన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తమకు అండగా నిలిచారని, ఆ



కష్టసమయంలో తనకు మరియు తన కుటుంబ సభ్యులకు అపారమైన మనోధైర్యాన్ని కలగజేశారని సైదమ్మ పేర్కొన్నారు. ఇటీవల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను సౌమ్య వారికీ తెలియజేయగానే, ఆమె వెంటనే స్పందించి నియోజకవర్గంలోని క్రక్స్ %దీ×ూ% ఇతనల్ యాజమాన్యంతో సమన్వయం చేసి వారం రోజులలోనే సర్పంచ్ ఖాతాకు రూ.5 లక్షలు జమ అయ్యేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. తక్షణమే ప్రజా సమస్యను పరిష్కరించేందుకు ముందడుగు వేసిన సౌమ్య వారి ని “డైనమిక్ లీడర్”గా అభివర్ణించిన ఆళ్ల సైదమ్మ , “గ్రామ ప్రజల తరపున, ఆమె కుటుంబ సభ్యుల తరపున మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను” అన్నారు.

## ఎంపీ వద్దిరాజు బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై మండిపాటు

ఖమ్మం జిల్లా ఎల్లో సింగం

ఖమ్మం. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రిజర్వేషన్స్ పెంపుదలపై బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. స్థానిక సంస్థలు , విద్యా, ఉద్యోగ రంగాలలో బీసీలకు 42% రిజర్వేషన్స్ అమలు చేస్తామంటూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఊదరగొట్టి,ఆ తర్వాత అధికారం చేపట్టాక ద్రోహం తలపెట్టిందని,మోసం చేస్తున్నదని ఎంపీ రవిచంద్ర ఘాటుగా విమర్శించారు. రేవంత్ రెడ్డి కామారెడ్డి బహిరంగ సభలో కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేత ఆర్భాటంగా డిక్లరేషన్ విడుదల చేసి,ఆ తర్వాత కాంగ్రెస్ అధినేత రాహూల్ గాంధీతో పలుమార్లు చెప్పించి నమ్మించి వెనుకబడిన వర్గాల ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చారన్నారు. తెలంగాణ భవన్ లో శనివారం తనను కలిసిన పలు యూట్యూబ్ ఛానెల్స్ ప్రతినిధులకు ఎంపీ రవిచంద్ర ప్రత్యేక ఇంటర్వ్యూలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బీసీ రిజర్వేషన్స్ పెంపుదల ఆషామాషీ వ్యవహారం కాదని,పార్లమెంటులో చట్టం అయ్యాక రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ నందు పొందుపర్చిన తర్వాతే అమలు సాధ్యపడుతుందని బీఆర్ఎస్ మొదటి నుంచి కూడా స్పష్టంగా చెబుతున్నదన్నారు. బీఆర్ఎస్ రిజర్వేషన్స్ పెంపుదలకు తమ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు మొదటి నుంచి సానుకూలమని ఎంపీ రవిచంద్ర తెలిపారు. చట్టసభలలో మహిళలు, బీసీలకు 33% చొప్పున రిజర్వేషన్స్ అమలు చేయాలంటూ 2014 జూన్ 14వతేదీన కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేయించి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్స్ బిల్లులను రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భాలలో తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇచ్చిందన్నారు. అయితే”ఆపరేషన్ సక్సెస్ - పేషెంట్ డెడ్”అనే చందంగా అధికార పక్షం వ్యవహారం ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పులిపై స్వారీ చేస్తున్నారని,ఇక కిందకు దిగడం అంత తేలిక కాదని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికలలో ఏ విధంగానైనా గెల్వాలనే కుయుక్తులు,కాంక్షతో అలవికాని హామీలెన్నో ఇచ్చి, ఇప్పుడు వాటిని అమలు చేయలేక “డైవర్షన్ పాలిటిక్స్”కు పాల్పడుతున్నారని ఎంపీ వద్దిరాజు నిశితంగా దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ రంగాలలో



బీసీలకు 42 శాతం రిజర్వేజన్స్ కల్పించే విషయంలో రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ నాయకులకు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని, అందుకోసం నిబద్ధతతో పని చేయడం లేదని ఎంపీ రవిచంద్ర అన్నారు. బీసీ రిజర్వేషన్స్ పెంపుదల గురించి 90వ దశకంలో తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేసిన జయలలిత చేసిన కృషి అభినందనీయమని ఎంపీ రవిచంద్ర చెప్పారు. కాంగ్రెస్ సొంతంగా 100 మంది,ఆ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమికి 250 మందికి పైగా ఎంపీలు ఉన్నారని, రాహూల్ గాంధీ కేంద్రంపై ఒత్తిడి పెంచడం ద్వారా పార్లమెంటులో బిల్లు పెట్టించి ఆమోదింపజేయవచ్చని వివరించారు. బీసీలకు మంచి జరగాలనే,మేలు చేయాలనే ఆలోచన,సంకల్పం కాంగ్రెస్ నాయకులకు ఇసుమంత కూడా లేదని ఎంపీ రవిచంద్ర ఆవేదన చెందారు. గల్లీ వదిలి ఢిల్లీ బాట పట్టి పోరాడితేనే, రాహూల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్రమోడీపై వత్తిడి పెంచడం వల్లనే రిజర్వేషన్స్ చట్టం బద్ధం కావడం, అమలులోకి రావడం సాధ్యమవుతుందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. పలుమార్లు ఇచ్చిన హామీ మేరకు 42% రిజర్వేషన్స్ పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని, లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని ఎంపీ వద్దిరాజు అధికార పక్షాన్ని హెచ్చరించారు.

## కోతుల బెడదను అరికట్టాలి - కొత్వాల

**కోతుల దాడిలో గాయపడిన రైతు సుబ్బారెడ్డిని పరామర్శించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ మండలం పరిధిలోని నారాయణరావుపేట గ్రామానికి చెందిన కొల్లు పెద్ద సుబ్బారెడ్డి కోతుల దాడిలో తీవ్రంగా గాయపడ్డారుపాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఆయన కుమారుడు కొల్లు ప్రభాకర్ రెడ్డి గృహంలో విశ్రాంతిలి పొందుతున్న సుబ్బారెడ్డిని శనివారం రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులి పరామర్శించారు. ఆరోగ్యం విషయమై అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ రాంప్రసాద్ తో ఫోన్లో మాట్లాడారు.

**కోతుల సమస్యను అరికట్టాలి - కొత్వాల**

పాల్వంచ మండలంలోని అన్నీ గ్రామాల్లో కోతుల బెడద ఎక్కువైందనీ, పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయని, మనుషులను కురుస్తున్నాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనీ, తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి కోతుల నియంత్రణ చర్యలు చేపట్టాలని కొత్వాల అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు. ఆచార్యులు, షేఖ్ గద్దర్ బాషా, కొల్లు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుతో కలిసి పుటం పురుషోత్తమ రావును సత్కరించిన ఎమ్మెల్సీ దాసోజు

ఖమ్మం జిల్లా ఎల్లో సింగం



ఖమ్మం. ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్ధార్ పుటం పురుషోత్తమ రావును శాలువాతో సత్కరించారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర క్యాంప్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం పురుషోత్తమ రావు కలిసిన సందర్భంగా ఎమ్మెల్సీ శ్రవణ్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు ప్రముఖులు బొల్లం లక్ష్మణ్,కూసం శ్రీనివాసులు, జెన్నాయికోడే జగన్మోహన్ తదితరులు ఉన్నారు.

# కొత్తవలస మండల కేంద్రంలో వానపడితే వణికిపోతున్న ప్రజలు

- కొద్దిపాటి వర్షానికి మోకాళ్ళ లోతు నీరు చేరి
- రాకపోకలకు ఆపసోపాలు పడుతున్న ప్రజలు,
-ఈ సమస్యకు పరిష్కారం ఎప్పుడో అని అధికారులను ప్రజాప్రతినిదులను ప్రశ్నిస్తున్నా మండలవాసులు,

కొత్తవలస ఎల్లో సింగం ప్రతినిధి

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలంలో వర్షం పడుతుందంటే చాలు ప్రజల గుండెల్లో గుబులు పుడుతోంది

కొత్తవలస మండల కేంద్రంలో వర్షపు నీరు పోయేందుకు సరియైన మార్గాలు లేక ఉన్న కొద్దిపాటి కాలువలను వ్యాపారస్తులు ఆక్రమించుకొని వాటిపై పలుకులను ఏర్పాటు చేసి వ్యాపారాలు కొనసాగిస్తుంటే రోడ్లపైనే మోకాళ్ళ లోతు నీరు చేరి అటుగా ప్రయాణించే వారితో పాటు స్థానిక ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామనిప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గత పది పదిహేను రోజులుగా రోజు ఏదో సమయంలో భారీ వర్షం కురవటం మోకాళ్ళ లోతు నీరు చేరి వందల కొలది వాహనాలు అందులో చెడిపోవడం పరిపాటిగా మారింది గ్రామపంచాయతీ అధికారులు కొన్ని ప్రాంతాల్లో వర్షపు నీరు పోయేందుకు కొద్దిపాటి మార్గాలను ఏర్పాటు చేసి చేతులను దులుపుకుంటున్నారే తప్ప వాటికి శాశ్వత నీరు పోయేందుకు కొద్దిపాటి మార్గాలను ఏర్పాటు చేసి



చేతులను దులుపుకుంటున్నారే తప్ప వాటికి శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నం చేయటం లేదు అని ప్రజలు పెదవి వివరిస్తున్నారుఇప్పటికైనా మేజర్ గ్రామపంచాయతీ అధికారులు పాలకవర్గం సభ్యులు ఈ సమస్యపై ప్రత్యేక చొరవ చూపించి శాశ్వత పరిష్కారం కనుగొనాలని రానున్న రోజుల్లో ఇటువంటి పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు

## మహిళా ప్రయాణికుల మనోభావాలు దెబ్బతీనేలా వ్యవహరిస్తున్న ఆర్టీసీ సిబ్బంది

### మహిళలను చూస్తే ఆమడ దూరంలో బస్సులు ఆపుతున్న ఆర్టీసీ డ్రైవర్లు

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆగస్టు 15వ తారీకు నుండి అమలు చేసిన ఉచిత బస్సు ప్రయాణం పథకం మహిళా ప్రయాణికులకు ఇప్పుడు అది శాపంగా మారింది కొంతమంది మహిళ ప్రయాణికులను ఆర్టీసీ డ్రైవర్లు దుర్భాషలో ఆడటం మీ బరువుకు ఆర్టీసీ బస్సులు పాడవుతున్నాయి అనటం మహిళా ప్రయాణికులు చేతులు ఎత్తిన బస్సులను ఆపకపోవడం బస్టాప్ కు ఆమడ దూరం వెళ్లి ఆపటం గత కొంతకాలంగా పరిపాటిగా అడపాదన జరుగుతూనే ఉన్నాయి కానీ శనివారం మద్దెలపాలెం డిపోకు చెందిన 12 డి బస్సు ఉదయం 11:30 గంటల సమయం లో విశాఖపట్నం వైపు నుండి కొత్తవలస వైపు వస్తున్న బస్సును ఎక్కేందుకు పెందుర్తి కాలేజ్ బస్ స్టాప్ వద్ద కొంతమంది మహిళా




ప్రయాణికులు వేచి ఉండగా బస్ డ్రైవర్ బస్ స్టాప్ లో బస్సును ఆపకపోగా బస్సును కొంత దూరం వెళ్లి ఆపి ప్రయాణికులను దించారని పాము పరిగెట్టి వెళ్లి బస్సు ఎక్కగా వెనకాత వీర బస్సులు వస్తున్నాయని అవి ఎక్కాలని మీ మహిళా ప్రయాణికులు తీవ్ర తలనొప్పిగా మారారని అసభ్యకర పదజాలం వాడారని ఆందోళన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం మాకు ఉచిత ప్రయాణం కల్పించక ముందు కూడా బస్సులు ఎక్కామని ఏ రోజు ఆర్టీసీ డ్రైవర్లు ఇటువంటి వ్యవహార శైలి చూపలేదని కానీ గత కొంతకాలంగా ఆర్టీసీ డ్రైవర్ల ప్రవర్తనలో తీవ్ర మార్పు వచ్చిందని కేవలం ఈ ఒక్క బస్సు డ్రైవర్ అనే కాదని ఇలానే చాలామంది బస్సు డ్రైవర్లు వ్యవహరిస్తున్నారని దీనివల్ల మహిళల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆర్టీసీ అధికారులు మహిళలతో ఎలా వ్యవహరించాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మహిళలు కోరుతున్నారు

## కూటమి ప్రభుత్వం నిలవాలి ప్రజలు గెలవాలి

హొళగుంద ఎల్లో సింగం న్యూస్



ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు హొళగుంద మండల పరిధిలోని హెబ్బటం గ్రామము 2024-2026 సం గల పార్టీ సభ్యత్వం కార్డులను కూటమి నాయకులు ఇంటింటికి తిరిగి అందజేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా శనివారం కూటమి నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని కూటమి ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో ధరల తగ్గుదల గూర్చి బూత్ నెంబర్ 55,56,57,58,లలో ఇంటింటికి వెళ్లి ప్రజలు వివరించడం జరిగిందన్నారు ప్రజలపై పన్నుల భారాన్ని తగ్గిస్తూ, వ్యాపారులకు ఊరటనిచ్చే ప్రజా ప్రభుత్వం నిర్ణయం ఈ "జీఎస్టి సంస్కరణలు". ప్రతి కుటుంబం వాడే కనీస వస్తువులైన పాలు, బియ్యం, గోధుమలు, కూరగాయలపై 0% జీఎస్టి తగ్గించడం జరిగిందనిఅలాగే వ్యవసాయ రంగానికి పెద్ద ఊరట లభించిందన్నారు ఇందులో భాగంగా ట్రాక్టర్లపై 12% ఉన్న జీఎస్టీ ని 5% కు తగ్గించడం ద్వారా రైతుకు సుమారు ?40,000 పొదుపు అవుతుంది. అలాగే ట్రాక్టర్ టైర్లు, విడిభాగాలు పై 18% ? 5%,డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లు పై 12% ? 5%, సోలార్ పరికరాలు పై 12% ? 5% తగ్గించడం ద్వారా రైతుల ఉత్పత్తి ఖర్చు తగ్గి, లాభాలు పెరుగుతాయి. చిన్న వ్యాపారాల అభివృద్ధికి, ప్రజల జీవితానికి నేరుగా ఉపయోగపడే విధంగా, ప్రతి కుటుంబం %-% ప్రతి రైతు %-% ప్రతి వ్యాపారికి లాభం కలిగిస్తాయి."జీఎస్టి సంస్కరణలు" తీసుకువచ్చి తమకు ఖర్చుల భారాన్ని తగ్గించిన కూటమి ప్రభుత్వానికి,ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్నా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలియజేశారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఉప సర్పంచ్ సవారప్ప,బూత్ ఇంచార్జ్ లు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## నందిగామ వై జంక్షన్‌లో రోడ్ సేఫ్టీకి సంబంధించిన కానిస్టేబుల్ తానే స్వయంగా పలుగు పారా చేతబట్టి నా రవి కిరణ్

### కావాలని కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్న హైవే అధికారులు కాంట్రాక్టర్లు టోల్గేట్ సిబ్బంది

నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్

నందిగామ నుంచి విజయవాడ వైపు అలానే విజయవాడ నుంచి నందిగామ వైపు వస్తున్నటువంటి నేషనల్ హైవే లో నందిగామ వై జంక్షన్ వద్ద ఉన్నటువంటి ఫ్లైఓవర్ పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. దాదాపు గంటల తరబడి వాహనాలన్నీ వేచి ఉండే పరిస్థితి నెలకొంది. గత కొద్దిరోజుల క్రితం హైవే అధికారులు పట్టించుకోకపోయినా స్థానిక పోలీసులు దానికి సంబంధించి గుంతలను స్వయంగా పూడ్చి వారి యొక్క ఔదార్యాన్ని చాటుకున్నారు. అయితే వర్షాలు పడుతున్న నేపథ్యంలో తరచుగా కొన్ని మీటర్ల వెడల్పుతో అయినటువంటి రోడ్డు గుంతలను హైవే అధికారులు గానీ కాంట్రాక్టర్లు గానీ టోల్గేట్ సిబ్బంది గానీ ఎవరు ముందుకు వచ్చి పూడ్చటం లేదు. దీంతో వాహనదారులు అత్యంత రద్దీగా ఉండేటటువంటి ఈ నేషనల్ హైవే నందు ముఖ్యంగా వైజంక్షన్ వద్ద ఫ్లైఓవర్ అటువైపు ఇటువైపు గంటలకొద్దీ వేచి ఉండి ముందుకు నడవాల్సిన పరిస్థితి ఉంది, అయినప్పటికీ స్థానికంగా రోడ్ సేఫ్టీ కి సంబంధించిన కానిస్టేబుల్ రవి కిరణ్ ఈరోజు తానే స్వయంగా పలుగు పారా చేతబట్టి తానే గోతులను పూడుస్తున్నారు. అయితే గతంలో నుంచి ఇది మూడవసారి పోలీసులే స్వయంగా ఈ గోతులు పూడుస్తున్నప్పటికీ కాంట్రాక్టర్ గాని హైవే వారు గానీ టోల్గేట్ వారు గానీ



ఎందుకు పట్టించుకోవట్లేదు ? అన్నది నందిగామ వాహనదారుల ప్రశ్న. ఈ పరిస్థితి ఎప్పటికీ మారునుంది ? ప్రమాదాలు జరిగితే ప్రాణాలు పోయే పరిస్థితి ఉంటే మరి ఎవరిది బాధ్యత ? అన్నది ఎవరికి తెలియటం లేదు. తక్షణమే నేషనల్ హైవే వారు దీని యందు తగిన చర్య తీసుకోవాలని స్థానిక ప్రజలు వాహనదారులు బలంగా కోరుకుంటున్నారు.

## ఎంపీ వద్దిరాజుకు సత్కారం



ఖమ్మం జిల్లా ఎల్లో సింగం

ఖమ్మం.బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మున్నూరుకాపు సంఘం తెలంగాణ డైరీ ఆవిష్కరణ కమిటీ ఛైర్మన్, రాష్ట్ర అధికార ప్రతినిధి మంగళారపు లక్ష్మణ్ పటేల్, వైస్ ఛైర్మన్, రాష్ట్ర కార్యదర్శి ఇసంపల్లి వెంకన్న పటేల్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఆకుల సత్యనారాయణ పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్వతం సతీష్ పటేల్, మండల అధ్యక్షులు చాట్లపల్లి నర్సింగ్ రావు పటేల్ తో పాటు రాష్ట్ర అధ్యక్షులు సర్ధార్ పుట్టం పురుషోత్తమ రావు పటేల్ తదితర ప్రముఖులు శాలువాతో సత్కరించారు.ఎంపీ రవిచంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులుగా తిరిగి నియమితులైన సందర్భంగా శనివారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా వారు మున్నూరుకాపు సంఘం తెలంగాణ నూతన సంవత్సరం-2026 డైరీ ప్రచురణ గురించి ఎంపి రవిచంద్ర దృష్టికి తెచ్చారు.ఇందుకు ఎంపీ వద్దిరాజును సహకారం కోరగా,ఆయన సానుకూలంగా స్పందించారు.

## గో బ్యాక్ నరేంద్ర మోడీ

హొళగుంద ఎల్లో సింగం న్యూస్

ఈనెల15వ తేదీన జరిగే కార్యక్రమానికి వామపక్ష పార్టీ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలనిసిపిఐ హొళగుంద మండల కార్యదర్శి మారెప్ప అన్నారు ఈ సందర్భంగా శనివారం విలేకరులతో మాట్లాడుతూ గో బ్యాక్ మోడీ ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు చేయడంలో విఫలమైన మోడీ.. గో బ్యాక్ మోడీ అంటూ ఈనెల 15వ తేదీ హొళగుంద లోవామపక్షల ఆధ్వర్యంలో జరిగే నిరసన ర్యాలీలు కార్యక్రమంలో పెద ఎత్తున పాల్గొని జయప్రదం



చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కృష్ణయ్య సిపిఐ ఎమ్మెల్సీ నాయకులు సవరప్ప ఏఐటియుసి ఉపాధ్యాయులు రంగన్న తదితరులు పాల్గొన్నారు

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in